కేసులను త్వరగా పరిష్కరించాలి

హైకోర్టు చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భుయాన్

నవతెలంగాణ మెదక్ రూరల్

కేసులను త్వరగా పరిష్కరించాలని హైకోర్టు చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భుయాన్ అన్నారు. కోర్టులకు వెళ్తే సత్వర న్యాయం జరుగుతుందనే నమ్మకం కక్షిదారులల్లో కలిగేలా న్యాయ వ్యవస్థ పనిచేయాలని హితవు పలికారు. శనివారం మెదక్ కోర్టు సముదాయంలో రూ.5 కోట్లతో నిర్మించనున్న మూడో అంతస్తు భవన నిర్మాణానికి హైకోర్టు జడ్జీలు జస్టిస్ నవీన్ రావు, జస్టిస్ సంతోష్ రెడ్డి, మెదక్ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి లక్ష్మి శారద, జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జెన్నా రెడ్డిలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భుయాన్ మాట్లాడుతూ 30 ఏళ్ల



తరబడి కేసులు పెండింగులో ఉండటం మంచిది కాదన్నారు. రాజ్యాంగంలో పొందుపరచిన చట్టాలకనుగుణంగా అందరూ నడుచుకోవాలన్నారు. పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలన్నారు. న్యాయ వ్యవస్థకు బార్ అసోసియేషన్- బెంచ్ రెండు చక్రాలంటివని, రెండు సక్రమంగా పని చేస్తేనే కేసులు సత్వర పరిష్కారమై కక్షిదారులకు న్యాయం కలుగుతుందన్నారు. మౌలిక వసతులు సక్రమంగా ఉన్నప్పుడే కోర్టుల నిర్వహణ సజావుగా సాగుతుందన్నారు. అందుకోసమే రాష్ట్రంలోని కోర్టులకు బిల్డింగ్‌లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇక్కడ కోర్టు సముదాయంలో ఉన్న ఆరు కోర్టులకు భవనం సరిపోవడం లేదనే 3వ అంతస్థు నిర్మాణం చేపడుతున్నామన్నారు. అనంతరం మెదక్ చర్చిని సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చి ప్రాశస్త్యతను పాస్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. తరువాత ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పాలకమండలి పూర్ణ కుంభంతో వారికి స్వాగతం పలికారు. శాలువాతో సన్మానించి అమ్మవారి చిత్రపటం అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

1

నవతెలంగాణ

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం 18 జూన్ 2023

డబుల్ ఇంజన్ సర్కార్ ఫెయిల్

- గిరిజన దశాబ్ది ఉత్సవాల్లో మంత్రి హరీశ్‌రావు





నవతెలంగాణ-బెజ్జంకి

'ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఆంధ్రోళ్ల పాలనలో తెలంగాణ ప్రజలు వెనుకబాటుకు గురవుతున్నారని గ్రహించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమ సమయంలో చావునోట్లో తలపెట్టి ప్రత్యేక రాష్ట్రం సాధించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష, కష్టాలను తీర్చుతూ పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనతో పోల్చితే బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్ ఫెయిలైందని రాష్ట్ర ఆర్థిక,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బాలికల ప్రభుత్వోన్నత పాఠశాల ఆవరణలో గిరిజన ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు, బతుకమ్మలతో, బీఆర్ఎస్ శ్రేణులు బాణసంచా కాల్చి ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. పూలతో మంత్రికి ఘన స్వాగతం పలికారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద మంత్రి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జెడ్పీ చైర్ పర్సన్ వేలేటి రోజాశర్మ, ప్రజాప్రతినిధులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గుక్కెడు నీళ్ల దొరకని దుస్థితి నుండి ఎక్కడపడితే అక్కడ నీళ్లు కనపడే పరిస్థితికి వచ్చామన్నారు. కాంగ్రెసోళ్ల పాలన వద్దనే పదేండ్లు వారిని తెలంగాణ ప్రజలు ఇంట్లో కూర్చోబెట్టారని తెలిపారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో ఇతర రాష్ట్రాలకు భిన్నంగా తెలంగాణ అభివృద్ధిలో ముందంజలో ఉందన్నారు. ఈ నెల 16న ప్రారంభించిన 'న్యూట్రీషన్ కిట్' గర్భిణీల బలానికి దోహదపడుతుందన్నారు. ఈ నెల చివరి నుండి రైతుబంధు పంపిణీ చేస్తామన్నారు. జెడ్పీటీసీ కడగండ్ల కవిత, ఎంపీపీ నిర్మల విజ్ఞప్తి మేరకు సాంఘీక సంక్షేమ పాఠశాల భవన నిర్మాణం, మండల కేంద్రంలోని లక్ష్మినరసింహ స్వామి ఆలయాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అనంతరం మహిళ సమాఖ్య సంఘాల సభ్యులకు చెక్కులందజేశారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ రూ.2.67 కోట్లతో మండలాన్ని అభివృద్ధి చేశామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో పని చేసినవారిని గుర్తించి న్యాయాన్ని, ధర్మాన్ని గెలిపించాలన్నారు. ఏఎంసీ చైర్ పర్సన్ కచ్చు చంద్రకళ, సర్పంచ్ ద్యావనపల్లి మంజుల, ఎంపీడీఓ రాము, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు,సుడా చైర్మన్ జీవీ రావు,వైద్యాధికారి వినోద్ బాబ్జీ పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్: డబుల్ ఇంజన్ సర్కార్ పాలింత రాష్ట్రాలలో సంక్షేమ పథకాలేవని, గుజరాత్ రాష్ట్రంలో కల్యాణ లక్ష్మీ ఉన్నా దరఖాస్తు చేసుకున్న రెండు సంవత్సరాల తరువాత రూ.12 వేలు అందజేస్తున్నరాని రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు అన్నారు. మండలంలోని పాములపర్తి గ్రామంలో కెసిఆర్ కాలనీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం , కావేరి భాస్కర్ రావు చారిటబుల్ ఫౌండేషన్ సౌజన్యంతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో వారం పది రోజుల కోసారి నీళ్ల వస్తలేవని, పెన్షన్, కరెంటు ఉండదన్నారు. ఒక చెమట చుక్క కూడా రాల్చకుండా, ఒక పైసా ఖర్చు పెట్టకుండా హైదరాబాద్ జూబ్లీహిల్స్ స్థాయిలో కావేరి సీడ్స్ చారిటబుల్ సౌజన్యంతో నిర్మించిన ఇండ్లను పొందిన లబ్ధిదారులు అదృష్టవంతులన్నారు. ప్రతి ఇంటికీ ప్రభుత్వం రూ.5 లక్షలు ఇవ్వగా మరో రూ.11.50 లక్షలు ఖర్చు చేసి కావేరి సీడ్స్ భాస్కర్ రావు అద్భుతంగా 35 ఇళ్లను నిర్మించి ఇచ్చారన్నారు. గతంలో గజ్వేల్ ప్రాంతంలో గతుకుల రోడ్లతో ఉండేవన్నారు. కెసిఆర్ రాకతో ఇప్పుడు గతుకుల గజ్వేల్.. బతుకుల గజ్వేల్‌గా మారిందన్నారు. శివుడు నెత్తిమీద గంగను పెట్టుకున్నట్టు కెసిఆర్ పాములపర్తి మీద కొండపోచమ్మని పెట్టిండన్నారు. పాండురంగస్వామి ఆశీస్సులతో కెసిఆర్ గజ్వేల్‌కు రావడం గజ్వేల్ ప్రజల అదృష్టమన్నారు. ఆనాడు పని దొరకని పల్లెల బతుకుల నుండి నేడు పంట పొలాలలో కూలీలు దొరకక ఛత్తీష్‌గడ్ నుండి మగ కూలీలు వచ్చే స్థాయికి తెలంగాణ రాష్ట్రం ఎదిగిందన్నారు. భూమికి బరువయ్యేంత పంట పండి పక్క రాష్ట్రాలకు బువ్వ పెట్టే స్థాయికి కెసిఆర్ తెచ్చిండన్నారు. గతంలో ఎంతమంది ముఖ్యమంత్రులు వచ్చినా పేదల బతుకు మారలేదని, పేదల బతుకు మార్చిన నేత కెసిఆర్ అన్నారు. ఒకప్పుడు నేను రాను బిడ్డో సర్కారు దావఖానకు అనే కాడి, నుండి నేడు సర్కారు దావఖానకే వెలుతానే విధంగా ప్రభుత్వ ఆసుపత్రులను బాగు చేసుకున్నమన్నారు. గజ్వేల్‌లో మరో రూ.40 కోట్లతో 150 పడగల మాత, శిశు సంరక్షణ ఆస్పత్రిని నెలరోజుల్లో ప్రారంభం కానుందన్నారు. కెసిఆర్ తల్లి మనసుతో కెసిఆర్ న్యూట్రిషన్ కిట్, బిడ్డ బయటకు వచ్చాక కెసిఆర్ కిట్ పనిచేస్తే, బిడ్డ కడుపులో పడగానే తల్లి, బిడ్డల ఆరోగ్య సంరక్షణకు కెసిఆర్ న్యూట్రిషన్ కిట్టును అందజేస్తున్నారని అన్నారు. గృహలక్ష్మి పథకం మహిళల పేరు మీదనే ఇస్తామని, బిడ్డ కడుపులో పడగానే న్యూట్రిషన్ కిట్స్‌తో ప్రారంభమై కేసీఆర్ కిట్, అంగన్వాడీ, ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాలు, కల్యాణలక్ష్మి.. ఇలా బిడ్డ ఎదుగుదలలో ప్రతిచోట కెసిఆర్ ప్రభుత్వం తన పథకాలతో చేయూతనిస్తోందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు మాదాసు శ్రీనివాస్, జహంగీర్ ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, ఎంపీపీ పండు గౌడ్, జడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, మాజీ నాచారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ హరి పంతులు, ఆత్మ కమిటీ చైర్మన్ గుడాల రంగారెడ్డి,గడ అధికారి ముత్యంరెడ్డి,రాష్ట్ర మైనార్టీ సంఘం అధ్యక్షులు జుబేర్ పాషా,ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు లింగారెడ్డి, మర్కు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి, బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షులు మేకల కనకయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ సంతోష్ రెడ్డి, ఆర్డీవో విజయేందర్ రెడ్డి, తహశీల్దార్ భాగ్యరేఖ తదితరులున్నారు.

బీడీ కార్మికులను ఇబ్బంది పెట్టొద్దు

నవ తెలంగాణ-దుబ్బాక



దేశాయ్ బీడీ కంపెనీలో పని చేస్తున్న కార్మికులకు రూ.300 విలువగల పిటార ఫుడ్ ప్రొడక్ట్స్ బలవంతంగా అంటగడుతూ దేశాయ్ బీడీ కంపెనీ యాజమాన్యం బీడీ కార్మికులను ఇబ్బందులకు గురి చేయడం అన్యాయమని హింద్ మద్దూర్ సభ (హెచ్.ఎం.ఎస్) జాతీయ సెక్రెటరీ, ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల ఇన్చార్జ్ సుదర్శన్ రావు, రాష్ట్ర సెక్రటరీ ఈశ్వర ప్రసాద్ డిమాండ్ చేశారు. హెచ్.ఎం.ఎస్ సిద్దిపేట జిల్లా బీడీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా సుమారు 400 మంది బీడీ కార్మికులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. వెయ్యి బీడీలకు రూ.9 కటింగ్, పిటార తినుబండారాల ప్యాకెట్లు కార్మికులకు బలవంతంగా అంటగట్టడాన్ని వెంటనే ఆపాలని కోరుతూ హెచ్ ఎం ఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ సలీమ్ మియాకు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రూ.22, 500 కోట్ల ఈఎస్ఐ ఫండ్‌ను కేంద్ర ప్రభుత్వం, రూ.వెయ్యి కోట్లను రాష్ట్ర ప్రభుత్వం దోపిడీ చేసిందని ఆరోపించారు. రాష్ట్రంలో బీడీ కార్మికులకు కనీస వేతనాన్ని అమలు చేయడం లేదన్నారు. రూ.232 కనీస వేతనంగా కార్మికులకు చెల్లించాలన్నారు. ఈ దోపిడీని వెంటనే ఆపకపోతే వచ్చే ఎన్నికల్లో లక్ష మంది బీడీ కార్మిక కుటుంబాలు ఇక్కడి ఎమ్మెల్యే, ఎంపీలను ఓడిస్తామని హెచ్ఎంఎస్ హెచ్చరిస్తుందన్నారు. జిల్లా అధ్యక్షుడు ఈదరి మల్లేశం, ఉపాధ్యక్షుడు మధు,కార్యదర్శి ఈదరి లక్ష్మణ్,పలువురు మహిళ కార్మికులు పాల్గొన్నారు.

చిప్స్ ప్యాకెట్లను వెంటనే రద్దు చేయాలి

నవ తెలంగాణ మిరు దొడ్డి



దేశాయి బీడీ కంపెనీ వారు పిటార పేరుతో ఇస్తున్న చిప్స్ ప్యాకెట్లను వెంటనే రద్దు చేయాలి బీడీ అండ్ ఫిగర్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ అన్నారు. మిడిదొడ్డి మండలం కొండాపూర్ గ్రామంలో దేశాయి బీడీ బ్రాంచిలో సీఐటీయూ ఆధ్వర్యంలో బీడీ కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తెలంగాణ బీడి అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి జి.భాస్కర్ మాట్లాడుతూ మిరుదొడ్డి మండలం కొండాపూర్ గ్రామంలో దేశాయ్ బ్రాంచ్ టేకేదార్ సత్యనారాయణ బీడీ కార్మికులకు బలవంతంగా సుమారు రూ.300 చిప్స్ ప్యాకెట్లు అందిస్తూ కార్మికులను మోసం చేస్తున్నారని విమర్శించారు. బీడీ కార్మికులకు మాకు చిప్స్ ప్యాకెట్లు అవసరం లేదని వ్యతిరేకించినా కార్మికులకు ఆకు, తంబాకు బంద్ చేసి బీడీలు కూడా బంద్ చేస్తామని టేకదారు బెదిరిస్తున్నారని విమర్శించారు. ఈ చిప్స్ ప్యాకెట్ల వలన చిన్న పిల్లలకు అనారోగ్య సమస్యలు వస్తూ ఇబ్బందులకు గురవుతున్నారని మండిపడ్డారు. దేశాయి కంపెనీవారు సరఫరా చేస్తున్న చిప్స్ ప్యాకెట్లను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. బ్రాంచీలో పనిచేస్తున్న సుమారు 100 మంది బీడీ కార్మికుల నుండి ప్రతినెల 2 వేల బీడీలను కోతలు విధిస్తూ బీడీ కార్మికుల శ్రమ దోపిడీకి పాల్పడుతున్నాడని తెలిపారు. ఇలాంటి టేకదారు లైసెన్స్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికురాలు నాన్ పీఎఫ్‌గా ఉండి బీడీలు చేస్తే కంపెనీ యాజమాన్యం వెంటనే పీఎఫ్ నెంబరు ఇవ్వాలన్నారు. పిఎఫ్ నంబర్లు ఇస్తే టేకేదార్ ఒక్కొక్క కార్మికురాల నుండి రూ.7 వేలు అక్రమంగా వసూలు చేస్తూ బీడీ కార్మికులను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఈ సమస్యలపై ప్రశ్నించిన కార్మికులను రాజీనామా చేసుకో మా బ్రాంచీలో అవసరం లేదని కార్మికులతో అసభ్యంగా మాట్లాడుతూ బెదిరిస్తున్నారని విమర్శించారు. ప్రతినెలా కంపెనీ సెంటర్ పరిధిలో నాలుగు రెట్లు అదనంగా కార్మికుల నుండి బీడీలు సేకరిస్తూ మోసం చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి టేకేదార్‌పై కంపెనీ యాజమాన్యం వెంటనే కఠిన చర్యలు తీసుకొని, కొండాపూర్ బ్రాంచి లైసెన్సును వెంటనే రద్దు చేసి కార్మికులకు మేలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ చిప్స్ ప్యాకెట్లను బలవంతంగా అందిస్తే కార్మికులతో దుబ్బాక దేశాయ్ సెంటర్ ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. యాజమాన్యం వెంటనే స్పందించకుంటే కార్మికులతో కలిసి లేబర్ అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు మిరుదొడ్డి మండల కన్వీనర్ మద్దెల అంజయ్య కొండాపూర్ గ్రామ బీడీ కార్మికులు పాల్గొన్నారు.

ఎంజీ పరిశ్రమలో కార్మికుడి మృతి

నవతెలంగాణ-జహీరాబాద్



విధులు ముగించుకున్న ఓ కార్మికుడు పరిశ్రమలోనే పడుకోగా.. పడుకున్న చోటే మృతి చెందాడు. కాగా మృతదేహంతో మృతుని బంధువులు ఆందోళనకు దిగారు. ఈ ఘటన జహీరాబాద్ మండలం బూచినెల్లి గ్రామ పరిధిలో గల ఎంజి పరిశ్రమలో శనివారం జరిగింది. ఎస్సై కాశీనాథ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎంజి పరిశ్రమలోని గెస్ట్‌హౌస్‌లో దేవేందర్ మన్నవీకర్(55) అనే కార్మికుడు గత 25 ఏండ్లుగా విధులు నిర్వహిస్తున్నాడు. శుక్రవారం విధులు ముగించుకున్న దేవేందర్ పరిశ్రమలోనే పడుకున్నాడు. పడుకున్న చోటే అతడు మృతి చెందాడు. దీంతో మృతుని కుటుంబ సభ్యులు మృతదేహంతో ఆందోళనకు దిగారు. మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రాముల యాదవ్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్, జహీరాబాద్ మండలం ఎంపీపీ ఉపాధ్యక్షులు రాములు, కాసింపూర్ మాజీ సర్పంచ్ రాజులు యజమాన్యంతో చర్చలు జరిపారు. కాగా మృతుని కుటుంబానికి రూ.7 లక్షలు ఆర్థిక సాయం అందించేందుకు యజమాన్యం ఒప్పుకుంది. దీంతో శవ పంచనామ నిర్వహించి.. మృతుని కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అందించారు. మృతుడికి కుమారుడు సిద్ధార్థ, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

వరకట్న వేధింపులతో వివాహిత ఆత్మహత్య



నవతెలంగాణ-పుల్కల్: వరకట్న వేధింపులు తాళలేక ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన పుల్కల్ మండల పరిధిలోని బస్వాపూర్‌లో జరిగింది. ఎస్సై విజయకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. బస్వాపూర్ గ్రామానికి చెందిన ఎర్రగొల్ల ప్రవీణ్ కుమార్‌కు, హత్నూర మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన వనం సురేఖ అలియాస్ లక్ష్మి(24)లకు రెండేండ్ల క్రితం వివాహం జరిగింది. వివాహ సమయంలో కట్నం కింద రూ.13 లక్షలను ప్రవీణ్‌కుమార్‌కు లక్ష్మి తల్లిదండ్రులు ఇచ్చారు. ఆర్నెళ్లపాటు వారి వైవాహిక జీవితం సాఫీగానే సాగింది. అనంతరం భర్త ప్రవీణ్ కుమార్, అత్తామామ ఎర్రగొల్ల ఇందిరమ్మ శ్రీనివాస్, మరిది ఎర్రగొల్ల మల్లికార్జున్‌లు లక్ష్మిని అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేశారు. దీంతో గతేడాది ఫిబ్రవరి 16న లక్ష్మి విషం తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించడంతో ప్రాణాలతో బయట పడింది. అనంతరం పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టి ఇరువురికీ నచ్చజెప్పారు. మరోమారు కట్నం వేధింపులు ఎక్కువ అవడంతో శుక్రవారం ఇంట్లోనే ఉరేసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించింది. గమనించిన కుటుంబ సభ్యులు సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సాయంత్రం 7.30 నిమిషాలకు మృతి చెందింది. అదనపు కట్నవేధింపులు భరించలేకనే తమ కూతురు ఆత్మహత్య చేసుకుందని లక్ష్మి తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ మేరకు పుల్కల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. లక్ష్మికి మృతికి కారణమైన భర్త, అత్త మామ, మరిదిపై కేసు నమోదు చేస్తామని పుల్కల్ ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

చికిత్స పొందుతూ యువరైతు మృతి



నవ తెలంగాణ - దౌల్తాబాద్ : యువరైతు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని సూరంపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసు కథన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. సూరంపల్లి గ్రామానికి చెందిన బొల్లం లింగం(28) అప్పుల బాధ భరించలేక పురుగుల మందు సేవించి ఆత్మహత్య పాల్పడ్డాడు. వైద్యం కోసం కుటుంబ సభ్యులు గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించి పోవడంతో మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున గాంధీ ఆస్పత్రిలో మృతి చెందాడు. మృతుడి భార్య బొల్లం శ్యామల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

ఘనంగా దశాబ్ది ఉత్సవాలు

నవతెలంగాణ దౌల్తాబాద్



తెలంగాణ గిరిజనోత్సవంలో భాగంలో దౌల్తాబాద్ మండలంలోని లింగాయపల్లి తండాలో ఎంపీఓ గఫూర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆర్.ప్రత్యూష, సర్పంచ్ లంబాడి దేవి ఆధ్వర్యంలో గిరిజన ఉత్సవాలను ఘనంగా నిర్వహించినారు. సేవాలాల్ మహారాజ్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గిరిజనులకు ప్రత్యేకంగా గ్రామపంచాయతీ ఏర్పాటు చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలు అందించామన్నారు. మహిళలు బంజారా ఆటలతో గ్రామంలో పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహించారు.

శ్రీ సంతోషిమాత దేవాలయ పాలకమండలి నియామకం

నవ తెలంగాణ - సిద్దిపేట



సిద్దిపేట పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ సంతోషి మాత దేవాలయం నూతన పాలక మండలిని మంత్రి హరీష్‌రావు శనివారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం భక్తులతో కిటకిటలాడే, ఆడపడుచుల ఇష్ట దైవం శ్రీ సంతోషి మాత ఆలయమని, నూతన పాలక మండలి ఏర్పాటు కావడం చాలా సంతోషమని, ఈ సందర్భంగా పాలక వర్గాన్ని అభినందిస్తు, శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ అభివృద్ధి, ఆధ్యాత్మిక సేవలో నూతన పాలక వర్గం కృషి చేయాలని అన్నారు. మాంకాల నవీన్ చైర్మన్, గాదగోని సత్యనారాయణ గౌడ్, కాముని ప్రభాకర్, కోమర వెల్లి కల్యాణి, చకిలం ఆమరనాథ్, గరిపల్లి సువర్ణ సభ్యులుగా నియమించినట్లు తెలిపారు. ఎక్స్ అఫిషియో మెంబర్ గా ఆలయ పూజారి మధు సుధన్ రావు ఉంటారని తెలిపారు.

తండాలను పంచాయతీలు చేసిన ఘనత సీఎం కేసిఆర్‌దే

నవతెలంగాణ దుబ్బాక రూరల్



'గతంలో గిరిజన తండాలుగా ఉన్న గ్రామాలు నేడు సీఎం కేసీఆర్ హయాంలో గ్రామ పంచాయతీలుగా రూపాంతరం చెంది స్వంతంగా పరిపాలన చేసుకుంటూ అభివృద్ధిలో పోటీ పడుతున్నాయి. ఈ ఘనత తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కుతుంది' అని వెంకటగిరి తండా సర్పంచ్ పాతులోత్ పెంటవ్వ బాలకిషన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం దుబ్బాక మండల పరిధిలోని వెంకటగిరి తండాలో సర్పంచ్ ఆధ్వర్యంలో తెలంగాణ గిరిజన ఉత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మూడు వందల జనాభా ఉన్న వెంకటగిరి తండాను గ్రామపంచాయతీగా మార్చినందుకు హర్షం వ్యక్తం చేస్తూ గిరిజనులతో కలిసి సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అంతకు ముందు తండావాసుల ఆరాధ్య దైవమైన సంతు సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూజలు, నైవేద్యాలు నిర్వహించి, జగదాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్ పర్సన్ చింతల జ్యోతి కృష్ణ, ఉపసర్పంచ్ మోహన్, బిఆర్ఎస్ నాయకులు పాతులోత్ బాలకిషన్ , పంచాయతీ కార్యదర్శి వజ్ర తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవ తెలంగాణ కొండపాక



మండల పరిధిలోని మంగోల్ గ్రామానికి చెందిన అశోక్‌గౌడ్ కుటుంబాన్ని గజ్వేల్ మాజీ శాసనసభ్యులు తూముకుంట నర్సారెడ్డి పరామర్శించారు. మండల ప్రెసిడెంట్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ వీరేశం కో-ఆపరేటివ్ డైరెక్టర్ నరసింహ చారి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్, ముష్టం శ్రీనివాస్ గౌడ్ ఎండి జాకీర్ జాలరత్నేష్ అంజు పాల్గొన్నారు

వడ్ల పైసలు రాలే.. రైతుబంధు ఇవ్వలే

నవతెలంగాణ-నంగునూరు



నెల రోజులైనా వడ్ల డబ్బులు రాకపోవడం.. రైతు బంధు ఇవ్వక పోవడం సిగ్గు చేటని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి విమర్శించారు. శనివారం ఆయన మాట్లాడుతూ వానలు పడే ఈ సమయంలో వ్యవసాయ పనులు మొదలుపెట్టాల్సిన రైతులు యాసంగి వడ్ల పైసల కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం వ్యక్తం చేశారు. ధాన్యం అమ్మిన వారం పది రోజుల్లో డబ్బులు చెల్లిస్తామని చెప్పిన మాటలు అవాస్తవమన్నారు. నెల గడుస్తున్నా బ్యాంకు అకౌంట్లలో జమ చేయకపోవడం, మంత్రి హరీష్ రావు కూడా పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రైతు బంధు కింద ఇప్పటికే ఇవ్వాల్సిన పెట్టుబడి సాయంపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం దారుణమన్నారు. గత యేడాది జూన్ 15 నుంచే రైతుల ఖాతాల్లో రైతుబంధు జమ చేయగా, ఈ సారి ఆ ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. పంట రుణాలను మాఫీ చేయకపోవడంతో బ్యాంకర్లు కొత్త రుణాలు ఇవ్వడం లేదని అన్నారు. చేతిలో చిల్లి గవ్వలేక రైతులు పెట్టుబడుల కోసం దిక్కులు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 20 వరకు డబ్బులు రాకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిద్దిపేట నియోజకవర్గం రైతులను ఏకం చేసి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. చెలికాని యాదగిరి యాదవ్, అనరాజు నాగరాజు పాల్గొన్నారు.

ఏపీజీవీబీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవ తెలంగాణ - దౌల్తాబాద్



ఏపీజీవీబీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ముత్యంగారి యాదగిరి అన్నారు. దేశంలోని మొదటిసారిగా ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులో ఇదివరకు ఎప్పుడూ లేని విధంగా మైక్రో ఏటీఎం ను సిద్దిపేట రీజియన్ దౌల్తాబాద్ పట్టణంలో శనివారం సర్పంచ్ ముత్యంగారి యాదగిరి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ వికాస బ్యాంక్ సేవలు, అటల్ పింఛన్ యోజన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి, ప్రధానమంత్రి జీవన్ సురక్ష స్కీమ్స్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు మాశెట్టి నరేష్ గుప్తా, వార్డు సభ్యురాలు భర్త ఆది బాలకృష్ణ, బ్రాంచ్ మేనేజర్ , అనిల్ ఫీల్డ్ ఆఫీసర్ అజయ్ అకౌంటెంట్ రష్మీ భవాని డిస్ట్రిక్ హెడ్ పీ.శంకర్, ఛానల్ మేనేజర్ డి .వెంకటేష్ బ్యాంక్ మిత్రా వనం అపర్ణ గ్రామ ప్రజలు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి సాయం

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామంలో శనివారం చుంచు లక్ష్మీ (25) అనారోగ్యంతో మరణించింది. ఆమె మృతదేహానికి నివాళులర్పించిన గ్రామ సర్పంచ్ గద్దల రమేష్ ఆ కుటుంబానికి రూ.5 వేలు దహన ఖర్చుల కోసం సాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఊర్లో ఎవరు మరణించిన తప్పనిసరిగా ఈ సాయం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆవుల చిన్న వెంకటయ్య, గద్దల శ్రీనివాస్,గడ్డమీది తిరుపతి,చుంచు వెంకటయ్య ఎర్ర,చుంచు రామయ్య, గద్దల ప్రవీణ్,చుంచు బిక్షపతి,చుంచు రజినీకాంత్,చుంచు మహేష్,ముడికే మల్లమ్మ,పొన్నాల నాగయ్య,చుంచు దుర్గమ్మ, కామద్రి ఎల్లమ్మ కారోబార్ చుంచు పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌షాక్‌తో రైతు మృతి

నవతెలంగాణ-కోహెడ



విద్యుత్‌షాక్‌తో రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని ఆరెపల్లి గ్రామంలో శనివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... ఆ గ్రామానికి చెందిన పకిడె బాలమల్లయ్య(58) తన వ్యవసాయ బావి వద్ద కరెంట్ స్టార్టర్‌కు ప్రమాదవశాత్తు తగిలి విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య పకిడె కనుకవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

కొబ్బరికాయల టెండర్ రద్దు



నవతెలంగాణ కొమురవెల్లి

'కొమురవెల్లి మల్లన్న భక్తులకు కొబ్బరికాయల ధరలు పెను భారమవుతున్నాయి. కొబ్బరికాయలు అమ్ముకునే లైసెన్స్ హక్కు కోసం జూలై నెలలో నూతన టెండర్ నిర్వహించడం లేదు. సామాన్య భక్తులను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నాం' అని దేవాలయ పాలకమండలి చైర్మన్ బిక్షపతి ప్రకటించారు. శనివారం ఆలయ ప్రాంగణంలోని పాలకమండలి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అభివృద్ధి పనులపై చర్చించి పలు నిర్ణయాలను ఆమోదించారు. 'దేవాలయ ప్రాంగణం వద్ద కొబ్బరికాయలు విక్రయించుకునే లైసెన్స్ హక్కు వేలాన్ని జూలైలో నిర్వహించే ప్రక్రియను రద్దు చేయాలని పాలకమండలి నిర్ణయించింది. టెండర్ ప్రక్రియ ద్వారా కొబ్బరికాయలు విక్రయిస్తే సామాన్య భక్తులకు భారమవుతుందని టెండర్ రద్దు చేయడంతో నాణ్యమైన కొబ్బరికాయలతో పాటు తక్కువ ధరకు భక్తులకు దొరుకుతాయని పాలకమండలి సమావేశంలో నిర్ణయం తీసుకుంది. ఎల్లమ్మ అమ్మవారి దేవాలయం వద్ద కొబ్బరికాయలు అమ్ముకొను దుకాణానికి అనుబందంగా ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గరలో దిగువ మెట్ల పక్కన తాత్కాలిక షెడ్డు ఏర్పాటు ప్రతిపాదన చేశారు. ఓడిబియ్యం టికెట్ ధర రూ.30 నుండి రూ.50లకు పెంచడానికి నిర్ణయించారు. మల్లికార్జున బ్లాక్ ఆర్చిగేటు పక్కన దానిగొండ కొమురయ్య ధర్మశాలలు శిథిలావస్థలో ఉన్నాయని వాటిని తొలగించాలని, గణపతి దేవాలయం, శ్రీ భద్రకాళి, వీరభద్రస్వామి దేవాలయముల ప్రతిష్ట ఆగస్టు 23న నిర్వహిస్తాం' అని తెలిపారు. నూతనంగా నిర్మించే క్యూ కాంప్లెక్స్ భుమిపూజ తేదీ ఖరారు చేస్తామన్నారు. మల్లన్న స్వామి అభిషేకం లడ్డు (400 గ్రా) ధర రూ.100లకు పెంచాలని ఆమోదించారు. కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి బాలాజీ ,ధర్మకర్తలు యం. శ్రీనివాస్ గౌడ్, రఘువీరారెడ్డి, చెట్కూరి తిరుపతి, కాసర్ల కనకరాజు, ఎర్రగొల్ల మల్లేశ, గడ్డం మహేశ్ యాదవ్, పచ్చిమడ్ల సిద్ధిరాములుగౌడ్, నమిరెడ్డి సౌజన్య, ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లిఖార్జున్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

గిరిజనుల సమగ్రాభివద్ధికి కృషి

గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఈ.శ్రీధర్

నవతెలంగాణ-కంది



చదువుతోనే అభివద్ధి సాధ్యమని.. తెలంగాణ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నదని, విద్యార్థులు సంతోషంగా చదువుకునేలా అన్ని విధాల ప్రోత్సహిస్తున్నదని గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీధర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం కంది మండలంలోని వడ్డెనగూడ తాండాలో నిర్వహించిన గిరిజనోత్సవం కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి, జిల్లా కలెక్టర్, రాష్ట్ర చేనేత అభివద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ పాల్గొన్నారు. తాండా ప్రజలు, అధికారులు ప్రజా ప్రతినిధులు ఊరేగింపుగా తెలంగాణ క్రీడా ప్రాంగణానికి వెళ్లి మొక్కలు నాటి వాలీబాల్ ఆడారు. అనంతరం రూ.20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక కార్యదర్శి శ్రీధర్ మాట్లాడుతూ.. చదువుతోనే అభివద్ధికి బీజం పడుతుందని, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యను పెంపొందించడానికి హాస్టల్స్ ను పెంచడం, గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసిందన్నారు. గతంలో తాను కలెక్టర్‌గా పని చేసిన కాలంలో చదువుకున్న వారితో లింగాల గ్రామానికి వచ్చిన గుర్తింపు గురించి వివరించారు. చదువు ఒక ఊరిని కుటుంబాన్ని మార్చగలదని, ప్రభుత్వం విద్యకు అధిక నిధులు కేటాయిస్తుందన్నారు. 500 జనాభా ఉన్న ప్రతి గిరిజన తండాను గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 2100 కోట్లతో 1800 గిరిజన గ్రామాల్లో బీటీ రోడ్లు రెన్యువల్స్ చేసు కున్నామన్నారు. వ్యక్తిగతంగా విద్యాపరంగా అభివద్ధి జరుగుతుందని, వైద్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ మాట్లాడుతూ.. ఒకప్పుడు వేసవికాలంలో తండాకు వస్తే ఖాళీ బిందెలతో అడ్డుకొని నిరసనలు తెలిపే వారని, ఈరోజు ఖాళీ బిందెలే లేవన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నీళ్లు వస్తున్నాయన్నారు. గతంలో 200 రూపాయలు పింఛను ఉంటే ఇప్పుడు వద్ధులు, వితంతువులకు 2016 రూపాయలు, వికలాంగులకు రూ.4016 వస్తుందన్నారు. జిల్లాలో ఐదు రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు అయ్యాయని, సుమారు 4 వేలమంది గిరిజన విద్యార్థులు సంక్షేమ పాఠశాలల్లో చదువుకుంటున్నారని, రాష్ట్ర చేనేత అభివద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. 2014కు ముందు చాలా తండాలకు రోడ్లు ,నీళ్లు, విద్యుత్ ఏమీ లేవని, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి గూడానికి, పల్లెకు, తండాకు నీరు ,విద్యుత్, రోడ్లు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రమణ కుమార్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, డిపిఓ సురేష్ మోహన్, సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నరహరి రెడ్డి, ఎంపీపీ సరళ, జెడ్పీటీసీ కొండల్ రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో గజ్వేల్





నవతెలంగాణ,- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది. సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టితో మున్సిపల్ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నారు. నిధుల కేటాయింపుతో పాటు అభివృద్ధి పనుల విషయంలో ఎప్పటికప్పుడు అధికారులు స్పందించి పనులు పూర్తి చేస్తున్నారు. 2012లో ఏర్పడ్డ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో 2014 తర్వాత ఈ తొమ్మిది సంవత్సరాలలో అనేక అభివృద్ధి పనులను పూర్తి చేశారు. రూ.8.30 కోట్లతో తెలంగాణ రాష్ట్రంలోనే ప్రత్యేక మోడల్ మున్సిపల్ భవనాన్ని నిర్మించారు. డంపింగ్ యార్డ్ రీసైకిల్ చేసేందుకు రూ.ఐదు కోట్లతో నిర్మిస్తున్నారు. స్వాగత ద్వారాలను రూ.45 లక్షలతో ఏర్పాటు చేశారు. రాజీవ్‌పార్క్‌ను రూ.1.50 కోట్లతో పునరుద్ధరించారు. పట్టణానికి రాజీవ్ పార్క్ మణిహారంగా మారింది. రూ.100 కోట్లతో అండర్ డ్రైనేజీ పనులు జరుగుతున్నాయి. మరో రూ.45 కోట్ల కోసం ప్రతిపాదనలు పంపారు. రూ.23 కోట్లతో సిసి రోడ్లు నిర్మిస్తున్నారు. ఇందుకుగాను మరో రూ.వంద కోట్లు ఇవ్వాలని అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధికి రూ.250 కోట్లు అవసరం ఉందని చైర్మన్ నేతి చిన్న రాజమౌళి మంత్రి హరీష్ రావు వినతిపత్రం అందించారు. ప్రధాన సర్కిళ్లను తీర్చిదిద్దడానికి రూ.రెండు కోట్లు కేటాయించారు. అంబేద్కర్ చౌరస్తా, తూప్రాన్ చౌరస్తా పూర్తి చేశారు. ముట్రాజ్‌పల్లి, జాలిగామ ఎక్స్ రోడ్, ఐఓసీ భవనం, ఇంద్ర పార్క్ చౌరస్తా పూర్తి చేయాల్సి ఉంది. పట్టణంలో స్ట్రీట్ లైట్లు, బటర్ఫ్లై లైట్లను సంగాపూర్, ముట్రాజ్ పల్లి, పిడిచెడులో ఏర్పాటు చేశారు. స్లాట్ రెండు ఎకరాల్లో రెండు కోట్ల నిధులతో ప్రతిపాదించారు. రూ.20 కోట్లతో మహతి ఆడిటోరియం ఏర్పాటు చేశారు. ప్రధాన రహదారిపై మెర్క్యూరీ లైట్లు, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ చుట్టూ రూ.280 కోట్లతో రింగ్ రోడ్డు ఏర్పాటు చేశారు. ఈ పనులు ఒకటి రెండు చోట్ల పూర్తయితే అందుబాటులోకి రానున్నాయి. రింగ్ రోడ్డు గజ్వేల్‌కి మణిహారంగా మారుతుందని స్థానికులు పేర్కొంటున్నారు.

సీఎం కృషితోనే అభివృద్ధి



సీఎం కేసీఆర్ కృషితో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అభివృద్ధి జరుగుతోంది. మంత్రి హరీష్‌రావు ప్రత్యేక పర్యవేక్షణలో పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ దశాబ్ది కాలంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టాం. నిధుల కొరత లేదు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పాలకవర్గానికి ప్రజలు ఎంతో సహకరిస్తున్నారు.

- రాజమౌళి, మున్సిపల్ చైర్మన్

అభివృద్ధిపై దృష్టి పెట్టాం



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధిపై దృష్టి పెట్టాం. పాలకవర్గం అనేక నిర్ణయాలు తీసుకొని అభి వృద్ధిలో ముందుకెళ్తోంది. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్‌రావు ప్రత్యేక పర్యవేక్షణలో అభివృద్ధి సాధ్య మవుతుంది. మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధుల ఇప్పటికే ప్రభుత్వానికి నివేదిక అందజేశాం.

- జకీర్, మున్సిపల్ వైస్ చైర్మన్


వైభవంగా గిరిజన దినోత్సవ సంబురాలు



నవతెలంగాణ-గుమ్మడిదల

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గుమ్మడిదల మండలంలోని కొత్తపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న తాండాల్లో శనివారం బంజారా గిరిజన దినోత్సవాన్ని పురస్కరించుకొని గిరిజన దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలతో కలిసి అంగరంగ వైభవంగా గిరిజన దశాబ్ది ఉత్సవాల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పాల్గొని మహిళలతో కలిసి నృత్యాలు చేశారు. అనంతరం గిరిజనులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, మండల ప్రత్యేక అధికారి అరుణ్ కుమార్, ఎంపీడీవో చంద్రశేఖర్, జడ్పిటిసి కుమార్ గౌడ్, ఎం పీటీసీ ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ బానోవత ఆంజనేయులు, ఉప సర్పంచ్ విజయ్‌కుమార్, ఆర్‌ఐ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మహమ్మద్ హుస్సేన్, మల్లేష్‌గౌడ్, రాష్ట్ర నాయకులు సద్ది విజయభాస్కర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రాజు, మురళి, దేవేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 2
సంగారెడ్డి



ఆదివారం 18 జూన్ 2023

పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ



నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని తమ్మిబాయితాండా గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి టీఎస్‌హెచ్‌డీసీ చైర్మెన్ చింత ప్రభాకర్ శనివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పరిపాలన సౌలభ్యం కోసం 500 జనాభా ఉన్న తాండాలను కూడా సీఎం కేసీఆర్ గ్రామ పంచాయతీలగా మార్చారన్నారు. అంతేకాకుండా నూతనంగా ఏర్పాటైన పంచాయతీల్లో అన్ని వసతుల కల్పనకు నిధులు కేటాయిస్తున్నారన్నారు. అందులో భాగంగా ఈ తాండాలో పంచాయతీ భవన నిర్మాణానికి రూ.20లక్షలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం, జెడ్పిటిసి పద్మావతి పాండురంగం, ఎంపీపీ మనోజ్ రెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి, పంచాయతీరాజ్ ఏఈ కృష్ణ, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏం. విట్టల్, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ శాంతా అర్జున్, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నేడు తెలంగాణ మంచినీళ్ల పండుగ

నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు (ఆదివారం) మునిపల్లి మండలం భూసారెడ్డిపల్లి నీటి శుద్ధి కేంద్రం వద్ద ఉదయం 10 గంటలకు మంచినీళ్ల పండుగ నిర్వహించనున్నట్టు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ శనివారం నాడు ఓ ప్రకటనలో తెలిపారు. మంచినీళ్ల పండగను పురస్కరించుకొని ఆదివారం జిల్లాలో మునిపల్లి మండలం భూసారెడ్డిపల్లిలో గల మిషన్ భగీరథ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను వివిధ వర్గాల ప్రజలు, పాత్రికేయులు, ప్రజా ప్రతినిధులతో సందర్శన చేస్తారని, అనంతరం సభ నిర్వహిస్తారన్నారు. ఒకప్పుడు తాగునీరు-ఇప్పుడు తాగునీరు నినాదంతో మంచినీళ్ల సరఫరా ప్రగతి, నీళ్లను శుభ్రం పరుచుతున్న తీరును, ఇంటింటికి నల్లాల ద్వారా సరఫరా అవుతున్న తీరును వివరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు, ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజలు, మత్స్యకారులు, విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

గుర్తుతెలియని మహిళా మృతదేహం లభ్యం

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ మండలంలోని బూచినెల్లి గ్రామ పరిధి లోని ఓ వ్యవసాయం పొలం వద్ద శనివారం గుర్తు తెలియని ఓ మహిళ మృతదేహం లభ్యమైంది. చిరాక్‌పల్లి ఎస్సై కాశీనాథ్ తెలిపిన వివరాల ప్రకారం.. బూచినెల్లి గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 141లో ఉన్న డాక్టర్ అజయ్ శారద వ్యవసాయ పొలం వద్ద గుర్తుతెలియని మహిళా మృతదేహాన్ని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించగా.. వ్యవసాయ పొలం లో ని సపోటా చెట్టు వద్ద సుమారు 45 ఏండ్లు వయసు గల ఓ మహిళ మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయి ఉన్నది. మృతదేహంపై ఎర్రని బ్లౌజ్, పాలపిట్ట రంగు చీర ఉన్నట్టు ఎస్సై తెలిపారు. వ్యవసాయ పొలం దారుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని.. మృతదేహాన్ని జహీరాబాద్ మాంచురీ లో భద్రపరిచామన్నారు. ఎవరైనా గుర్తుపడితే చిరాకుపల్లి పోలీసులను సంప్రదించాలన్నారు.

మనస్విని అభినందించిన నామా రవికిరణ్



నవతెలంగాణ-జహీరాబాద్

నీట్ ప్రవేశ పరీక్షలో ఉన్నత మార్కులు సాధించిన మనస్విని నామా సుభద్రమ్మ ట్రస్ట్ నిర్వాహకులు నామ రవికిరణ్ అభినందించారు. జహీరాబాద్ పట్టణం దత్తగిరి కాలనీలో నివాసం ఉంటున్న మాతంశెట్టి బస్వరాజ్ (హద్నూర్ గ్రామం) కుమారుడైన అధ్యాపకుడు చంద్రశేఖర్ కూతురు మనస్విని ఇటీవల జరిగిన నీట్ ప్రవేశ పరీక్షలో 725 మార్కులకు గాను 645 మార్కులు సాధించారు. ఇందుకుగాను నామ సుభద్రమ్మ మెమోరియల్ ట్రస్టు అధ్యక్షులు నామ రవి కిరణ్ శనివారం మనస్వినికి అభినందనలు తెలియజేస్తూ సన్మానించారు. వైద్యురాలుగా శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం జహీరాబాద్ ప్రాంతం లోని పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఉత్తమ మార్కులు సాధించడానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందజేసిన విద్యార్థిని తల్లిదండ్రుల కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నామా సుభద్రమ్మ నెమ్మదిగా ట్రస్ట్ సభ్యులు నరేష్ రెడ్డి ,సందీప్ రాజ్ తదితరులు పాల్గొన్నారు..

మల్లికార్జున్‌కు 7.5 జీపీఏ

నవతెలంగాణ-సంగారెడ్డి

మునిపల్లి మండలం మల్లికార్జునపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పి.మల్లికార్జున్ అనే పదో తరగతి విద్యార్థి జీవశాస్త్రం పరీక రాసి.. పార్ట్-బి ని జత చేయకపోవడంతో అతడి పరీక్షా ఫలితాలను డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ తెలంగాణ కార్యాలయం వారు విత్ హెల్డ్‌లో ఉంచిన విషయం విధితమే. ఈ విషయం పలు పత్రికల్లో ప్రచురితమవడంతో.. జిల్లా విద్యాశాఖ అధికారి సంగారెడ్డి కార్యాలయం నుంచి రిజాయిండర్ సమర్పించినట్టు జిల్లా విద్య శాఖ అధికారి ఎస్ వెంకటేశ్వర్లు తెలిపారు. అడిషనల్ జాయింట్ సెక్రెటరీ డైరెక్టర్ ఆఫ్ గవర్న మెంట్ ఎగ్జామ్స్ తెలంగాణ కార్యాలయం నుంచి లేఖ సంఖ్య spl/AJS Medak/2023 19.05.2023 ద్వారా మల్లిఖార్జున్ ఫలితాలను మెమో నంబర్ TSAA.381009తో పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి పంపినట్టు చెప్పారు. ఇందులో మల్లికార్జున్ 7.5 జీపీఏ సాధించాడన్నారు.

పెయింటింగ్ వేస్తున్న కూలీల పైకి దూసుకెళ్లిన కారు

ఓ కూలీ మృతి..



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఔటర్ రింగ్ రోడ్డు పై పెయింటింగ్ వేస్తున్న లేబర్ పైకి ఓ షిఫ్ట్ కార్ అదుపుతప్పి దూసుకుపోగా.. బ్రిడ్జి పై నుంచి కిందపడి అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన సుభాష్ (25) శనివారం మధ్యాహ్నం పటాన్‌చెరు పరిధిలోగల ఔటర్ రింగ్ రోడ్డు పై మరి కొంతమంది కూలీలతో కలిసి రోడ్ లైనింగ్ పెయింటింగ్ వేస్తున్నాడు. ఈ సమయంలో గుంటూరు నుండి పటాన్‌చెరు వైపు వస్తున్న షిఫ్ట్ కారు అతి వేగంగా వచ్చి సుభాష్ పైనిని బలంగా ఢీకొనడంతో.. అతడు ఓ ఆర్ఆర్ పై నుండి బ్రిడ్జి కింద పడడంతో తల పగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కాంట్రాక్టు సూపర్వైజర్ విజయకుమార్ ఫిర్యాదు మేరకు ఎస్సై ప్రసాద్ రావు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఉపాధి హామీ సిబ్బందికి పేస్కేల్ అమలు చేయాలి



నవతెలంగాణ-పుల్కల్

ఉపాధి హామీ సిబ్బందికి పేస్కేల్ అమలు చేయడంతో పాటు.. అర్హులైన వారికి ప్రమోషన్లు కల్పించాలని ఈజీఎస్ ఉద్యోగుల జేఏసీ జిల్లా అధ్యక్షులు సగ్గల్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంత పేదలకు జీవనాధారంగా నిలుస్తున్న ఉపాధి పనిని గత 17 ఏండ్లుగా సమర్థవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. కూలీలను సమన్వయం చేస్తూ అనేక రకాల పనులను గ్రామాల్లో చేపడుతునామన్నారు. ఈ పథకం కింద జిల్లాలో 180 సిబ్బందితోపాటు గ్రామానికో ఫీల్డ్ అసిస్టెంట్‌లు విధులు నిర్వహిస్తున్నారన్నారు. అలాంటి తమకు పనికి తగ్గ ఫలితం రావడం లేదని వాపోయాడు. ఏండ్ల తరబడి పనిచేస్తున్నా.. ప్రమోషన్లు రావడం లేదని ఆరోపించారు. కావున రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఉపాధి హామీ సిబ్బందికి పిఆర్సి మరియు పే స్కేల్ అమలు చేయాలన్నారు.

ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తే సహించేది లేదు

నవతెలంగాణ-పుల్కల్

ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మాచర్ల విజయకుమార్ తీవ్రంగా మండిపడ్డారు. ఎలాంటి ఆధారాలు లేకుండా తమ నేతపై ఇష్టారీతిన తప్పుడు ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పనిచేస్తున్నారని.. నియోజకవర్గంలో 70 ఏండ్లలో జరగని అభివృద్ధి కేవలం నాలుగున్నర ఏండ్లలో చంటి క్రాంతి కిరణ్ చేశారన్నారు. అలాంటి ఎమ్మెల్యేపై నిరాధార ఆరోపణలు చేస్తే ఉపేక్షించేది లేదన్నారు.

డిగ్రీ విద్యార్థులు ఈనెల 25లోపు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి

నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి విడతలో సీట్లు పొందిన విద్యార్థులు ఈనెల 25లోపు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి రాజేంద్రప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. పటాన్ చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను మొదటి సంవత్సరంలో బీఏ, బీకాం, బిఎస్సీ కోర్సులలో సీట్లు పొందిన విద్యార్థులు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయనట్లయితే సీటును కోల్పోతారన్నారు. అదేవిధంగా డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లు పొందేందుకు దోస్త్ రెండో విడతలో ఆన్ లైన్‌లో రిజిస్ట్రేషన్ ప్రారంభమైనదని.. రెండో విడత దోస్త్ ద్వారా ఆన్ లైన్ లో ఈనెల 26 వరకు రిజిస్ట్రేషన్ అవకాశం ఉందన్నారు. వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకోవ డానికి ఈనెల 27 చివరి తేదన్నారు. రెండో విడతలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలనుకొనే విద్యార్థులు ఈనెల 26 లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. రెండవ విడతలో వెబ్ ఆప్షన్ ఇచ్చుకోవడానికి ఈనెల చివరి తేదీ 27 ఉంటుందని.. కావున పటాన్ చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సీటు పొందిన విద్యార్థులు ఈనెల 25 తేదీ లోపు సెల్ఫ్ రిపోర్టింగ్ చేసి తమ సీటును కన్ఫామ్ చేసుకోవాలన్నారు. అడ్మిషన్‌కి సంబంధించిన పూర్తి వివరాల కోసం ఫోన్9494507067కు సంప్రదించాలన్నారు.

గిరిజన తాండాలు.. ప్రగతి వికాస కేంద్రాలు







నవతెలంగాణ-రామచంద్రాపురం, జిన్నారం,అమీన్‌పూర్

గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపి తాండాలను అభివృద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్దిన మహోన్నత నాయకుడు సీఎం కేసీఆర్ అని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 16వ రోజైన శనివారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు తాండా, వెలిమెల తాండా, జిన్నారం మండలంలోని రాళ్లకత్వతాండా, అమీన్‌పూర్ మండలం ఐలాపూర్ తాండాల్లో తెలంగాణ గిరిజన దినోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగా యి. ఈ ఉత్సవాలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గిరిజన మహిళలతో కలిసి నృత్యం చేసి అందర్నీ ఉత్సాహపరిచారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాల మూలంగా ప్రతి గిరిజనుడు ఆత్మగౌరవంతో జీవిస్తున్నారన్నారు. రాష్ట్ర రాజధాని నడిబొడ్డున గిరిజనుల ఆత్మగౌరవ భవనాన్ని నిర్మించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ప్రతి తండాలో సిసి రోడ్లు, ఇంటిం టికి రక్షిత మంచినీరు, వీధి దీపాలు, అంగన్వాడి కేంద్రాలు ప్రాథమిక పాఠశాలలతో తండాలు కళకళలాడుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. విద్యా ఉపాధి రంగాలలో ఉన్నత స్థితికి చేరుకునేలా ప్రతి ఏటా కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తోందన్నారు పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు తాండాల్లో సొంత నిధులతో సంత్ సేవాలాల్, భవాని మాత దేవాలయాలు నిర్మించడంతోపాటు, వారి ఆర్థిక అభ్యున్నతికి సంపూర్ణ తోడ్పాటు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్, డీఆర్డీఏ పిడి శ్రీనివాసరావు, తెల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ లలితా సోమి రెడ్డి, వైస్ చైర్మెన్ రాములు గౌడ్, పటాన్చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, అమీన్‌పూర్ ఎంపీపీ దేవానందం, జెడ్పీ టీసీ సుధాకర్ రెడ్డి, జిన్నారం ఎంపీడీవో రాములు, తాసిల్దారు దర్శత్ సింగ్ రాథోడ్, సర్పంచ్ మాధవి రవి, ఎంపీడీవో మల్లీశ్వర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయాభివృద్ధికి రూ.లక్ష విరాళం



నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని మాచిరెడ్డిపల్లి గ్రామంలో గల హనుమాన్ ఆలయాభివృద్ధి కోసం డీసీసీబీ వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం రూపాయల విరాళాన్ని అందించారు. శనివారం గ్రామానికి వచ్చిన ఆయనకు డప్పుచప్పుళ్లతో సర్పంచ్ అమృత ఏసు స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం మాణిక్యం మాట్లాడుతూ.. ఈ సేవ చేసే భాగ్యం తనకు కల్పిస్తున్న ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. రాబోయే రోజులలో సంగారెడ్డి నియోజక వర్గంలోని ప్రతీ గ్రామానికి, ప్రతి ఇంటికి పట్నం మాణిక్యం ఫౌండేషన్ సేవలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పట్నం మాణిక్యం, మనోజ్ రెడ్డి, కొండాపురం మండలం ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, వైఎస్ఆర్ సీపీ జిల్లా అధ్యక్షులు బిక్షపతి, మాజీ సర్పంచ్ ఇంద్రకరణ్,మల్లేశం, రైతుబంధు కొండాపూర్ కోఆర్డినేటర్ , బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రేమానందం, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ కృషి



నవతెలంగాణ-వట్‌పల్లి

గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యంతోనే గిరిజనుల అభివృద్ధి కుంటు పడిందని.. తెలంగాణ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుంచి గిరిజనుల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని మంచిర్యాల తాండాలో శనివారం నిర్వహించిన గిరిజన ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. జనాభా ప్రాతిపదికన నిధులు మంజూరు చేసి గ్రామాల అభివృద్ధికి తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తున్నదన్నారు.గిరిజనుల విద్యాభివృద్ధికి ఎన్నో నిధులను వెచ్చించి గిరిజన రెసిడెన్షియల్ పాఠశాలలను నెలకొల్పామన్నారు. త్వరలోనే మేడకుంద తండా రోడ్డు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అంతకు ముందు గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ చేశారు. త్వరలోనే భవన నిర్మాణాన్ని పూర్తి చేసి అందుబా టులోకి తీసుకురావాలని సర్పంచ్ దీప్లా నాయక్‌కు సూచించారు. ఎస్టీఎఫ్ ఫండ్ నుంచి రూ.20 లక్షల నిధులను కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జాగృతి నాయకులు మటం బిక్షపతి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఎంపీపీ పత్తి కృష్ణవేణి నర్సింలు, సర్పంచ్ దీప్లా నాయక్. తాసిల్దార్, ఎంపీడీవోఓ, ఎంపీఓ, వరం చైర్మెన్ వీరారెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అశోక్ గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు శివాజీ రావు, ప్రధాన కార్యదర్శి, ఆయా గ్రామాల సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తాండాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు



నవతెలంగాణ-జహీరాబాద్

గిరిజనుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నదని.. తాండాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులను కేటాయిస్తున్నదని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం జహీరాబాద్ మండలం శేకపూర్‌తాండాలో నిర్వహించిన గిరిజన దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. గిరిజనులకు రిజర్వేషన్ కల్పించి వారి అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. అటవీ భూముల్లో సాగు చేసుకుని జీవిస్తున్నారో.. అలాంటి గిరిజనులకు తమ ప్రభుత్వం పట్టాలను అందజేస్తున్నదన్నారు. గిరిజనులను ఆర్థికంగా, విద్యాపరంగా, వైద్య పరంగా అభివృద్ధి చేయడానికి అనేక సౌకర్యాలను కల్పిస్తున్నదన్నారు. జహీరాబాద్ నియోజక వర్గంలో గిరిజన బాలికల రెసిడెన్షియల్ హాస్టల్‌ను తీసుకువచ్చిన ఘనత కూడా తమదేనన్నారు. అనంతరం రూ.20 లక్షల ఎస్టి నిధులతో నూతన గ్రామ పంచాయితీ భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్‌డిఓ జయదేవ్, ఆత్మ కమిటీ చైర్మన్ పెంటారెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు నారాయణ యాదవ్, ఇప్పెపల్లి పీఏసీఎస్ చైర్మెన్ దాసరి మచందర్, సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు బంగారి సురేష్, సర్పంచ్ లాలూ భాయ్ నాగు, ఎంపీటీసీ నర్సింహులు, డిప్యూటీ సర్పంచ్ ప్రేమ సింఘ్, నాయకులు చిన్న రెడ్డి, శ్రీకాంత్, అధికారులు ఎంపిడిఓ సుమతి, ఎఇ కోటేశ్వర్ రావు, తహసీల్దార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

తాండాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ-జహీరాబాద్

తాండాల అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మొగుడంపల్లి మండలంలోని మీర్జంపల్లి తాండాలో నిర్వహించిన గిరిజన దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్‌కి పూజలు చేశారు. అనంతరం రూ.20 లక్షల నిధులతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో చరిత్రలో మునుపెన్నడు లేని విధంగా తాండాలను పంచాయతీలుగా గుర్తించి శాశ్వతంగా గిరిజనులకే రిజర్వేషన్ ఉండేలా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్‌డీఓ జయదేవ్, ఆత్మ కమిటీ చైర్మన్ పెంటారెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్‌కుమార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు నారయణ యాదవ్, ఇప్పెపల్లి చైర్మెన్ దాసరి మచ్చందర్, సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు బంగారి సురేష్, గ్రామ సర్పంచ్ సీతా బాయ్ గోపాల్, మాజీ సర్పంచ్ నారాయణ యాదవ్, నాయకులు చిన్న, శ్రీకాంత్, అధికారులు ఎంపిడిఓ, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఆలయాల అభివృద్ధికి తనవంతు సంపూర్ణ సహకారం అందజేయనున్నట్టు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. మండలం లోని చిట్కుల్ జీటీఎస్ కాలనీలో సొంత నిధులతో చేపట్టిన షిరిడి సాయిబాబా దేవాలయ పనులను శనివారం పరిశీలించారు. త్వరలోనే షిరిడి సాయిబాబా ఆలయం పనులు పూర్తి చేసి ప్రతిష్టాపనా మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రజల అభీష్టం మేరకు ఈ దేవాలయాన్ని తన సొంత నిధులతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. నియోజవర్గ పరి ధిలో ఇప్పటికే చాలా దేవాలయాలకు సహాయ సహకారాలు అందించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పండుగలకు ఉత్సవాలకు పెద్దపీట వేసి రాష్ట్రంలో ఆధ్యాత్మిక భావన పెంచేలా కృషి చేస్తున్నదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఆదర్శంగా తీసుకుని దేవాలయాల నిర్మాణాలకు సహకారం అందిస్తున్నట్టు చెప్పారు. ఎన్ఎంఆర్ యువసేన తరపున ఎప్పుడూ ప్రజలకు అందుబాటులోనే ఉంటానని.. అన్ని వేళలా మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని తెలి పారు. ఈ కార్యక్రమంలో మురళీ, సుధాకర్, గౌరి శంకర్, నరేష్, ప్రశాంత్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

వీరశైవ లింగాయత్‌లను ఓబీసీలో చేర్చడం హర్షణీయం



నవతెలంగాణ -సదాశివపేట

వీరశైవ లింగాయత్‌లను ఓబీసీలో చేర్చుతామని బీజేపీ కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని.. ఇది చాలా హర్షణీయమని బీజేపీ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్ అన్నారు. సదాశివపేట పట్టణంలోని తన నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో శివరాజ్ పాటిల్ మాట్లాడారు. నాలుగు నెలల నుంచి తాను చేస్తున్న కృషికి ఫలితం దక్కిందన్నారు. వీరశైవ లింగాయత్‌లను ఓబీసీలో చేర్చాలని కేంద్ర మంత్రి గంగారం అన్నారికి విన్నవించగా.. సానుకూలంగా స్పందించారన్నారు. వచ్చే పార్లమెంట్ సెషన్‌లో ఇందుకు సంబంధించిన జీవోను పాస్ చేస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఇందుకుగాను బీజేపీ కేంద్ర మంత్రులైన అమిత్ షా, కేంద్ర మంత్రి గంగారం అన్నార్‌కి ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో 16 నియోజకవర్గాల్లో వీరశైవ లింగాయత్‌ల ఓటు డిసైడ్ ఫ్యాక్టరీగా ఉన్నందున.. ఎమ్మెల్యేలు గెలవడానికి అదేవిధ ంగా, రెండు ఎంపీ సీట్లు గెలవడానికి ప్రభావం అధికంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు సులుగంటి సిద్దేశ్వర్, అడ్వకేట్ సిహెచ్ బసవరాజ్, సంగారెడ్డి కౌన్సిలర్ రామప్ప తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో విలేకరులకు అన్యాయం..

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. నాడు తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులను విస్మరించిందని శివరాజ్ పాటిలక్ష ఆరోపించారు. రాష్ట్ర సాధనలో ముందుండి ప్రతి విషయాన్ని పెన్నుతో, ఎలక్ట్రానిక్ మీడియా సాధనలతో ప్రజల ముందుకు పెట్టి.. ప్రజలను చైతన్యపరిచి ఉద్యమాన్ని ఉవ్వెత్తున ప్రజల్లోకి తీసుకెళ్లిన జర్నలిస్టులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించకపోవడం విచారకరమన్నారు.

పెట్రోల్ బంక్ కార్మికులకు కనీస వేతనమివ్వాలి



నవతెలంగాణ-కొండాపూర్

పెట్రోల్ బంకుల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనమివ్వాలని సీఐటీయూ మండల కన్వీనర్ ఎస్.బాబురావు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పెట్రోల్ బంకులో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు తెలుసుకుంటూ సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ.. పెట్రోల్ బంక్‌లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు అధ్యయనం చేస్తూ మండలంలోని 6 పెట్రోల్ బంకులను సర్వే చేశామన్నారు. సుమారు 31 మంది కార్మికులు ఈ బంకుల్లో పనిచేస్తున్నారని.. అయితే వారికి కనీస వేతనం ఇవ్వకుండా 24 గంటలు పని చేయించుకుంటున్నారని ఆరోపించారు. రూ.9000 వేతనం ఇస్తూ, యాజమాన్యాలు చేతులు దులుపుకుంటున్నాయన్నారు. వెంటనే ఆ కార్మికులందరికీ కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. వారి పని గంటలు తగ్గించాలని, ఈఎస్ఐ, పిఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు. కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, తక్కువ వేతనంతో వెట్టి చాకిరి చేయిస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సంజీవులు, ప్రశాంత్ తదితరులున్నారు.

ఘనంగా బాగారెడ్డి జయంతి వేడుకలు



నవతెలంగాణ-జహీరాబాద్

బాగారెడ్డి సేవలు జహీరాబాద్ నియోజకవర్గానికే పరిమితం కాకుండా.. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఎన్నో ఉన్నాయని టీపీసీసీ నాయకులు వై.నరోత్తం అన్నారు. మాజీ మంత్రి, మాజీ ఎంపీ కీర్తిశేషులు ఎం.బాగారెడ్డి జయంతి సందర్భంగా వారి తనయులు డీసీసీబీ మాజీ చైర్మెన్ యం.జైపాల్ రెడ్డి, టీపీసీసీ నాయకులు వై.నరోత్తం పార్టీ నాయకులతో కలిసి పట్టణంలో గల బాగారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం వారి నివాసంలో జయంతి కేక్‌ను కట్ చేసి.. ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కోహిర్ జెడ్పీటీసీ రాందాస్, కోహిర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామలింగారెడ్డి, నాయకులు బాగన్న, ముల్తానీ, యం. మోహన్‌రెడ్డి, జి.భాస్కర్, పిఎసిఎస్ చైర్మెన్, బుచ్చిరెడ్డి, సర్పంచ్‌లు పాండురంగా రెడ్డి,నర్సింహరెడ్డి, జగన్మోహన్, నవాజ్‌రెడ్డి, రాంరెడ్డి, అంబునాయక్, ఎంపీటీసీ మారుతి రావు పాటిల్, మాజీ చైర్మెన్ శంకర్ రెడ్డి, నల్లా ప్రతాప్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పి.నాగిశెట్టి, కో ఆప్షన్ సభ్యులు మైనోద్దీన్, మహ్మద్ యూసుఫ్, ఇమామ్ పటేల్, మాజీ కౌన్సిలర్‌లు రాజశేఖర్, సునీల్ పాల్గొన్నారు.

బీజేపీ బహిరంగ సభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-పటాన్‌చెరు

మహా జన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నేడు (ఆదివారం) పట్టణంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని పటాన్‌చెరు మాజీ జెడ్పీటీసీ, బీజేపీ ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడీల శ్రీకాంత్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం మండ లం లోని ఇస్నాపూర్‌లో తన కార్యాలయంలో మాట్లాడుతూ.. మహా జన సంపర్క్ అభియాన్ ద్వారా నరేంద్ర మోడీ 9 ఏళ్ల సుపరిపాలన విజయాలను ఇంటింటికీ చేరవేసేందుకు బిజెపి దేశవ్యాప్తంగా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నద న్నారు. అందులో భాగంగా తెలంగాణలో కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలను గడప గడపకు తీసుకెళ్లాలని నిర్ణయించి జూన్ నెలాఖరు వరకు అనేక కార్యక్రమాలను రూపొందించిందన్నారు. నేడు పట్టణంలోని మహంకాళి దేవాలయం ముందు సాయంత్రం ఐదు గంటలకు జరిగే బహిరంగ సభలో ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



దళితులపై దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

మేళసంఘం గ్రామంలో దళితులపై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పెద్దాపురం అశోక్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ముని పల్లి మండలం మేళసంఘం గ్రామంలో దళితులైన బామ న్లపల్లి శివకుమార్, అతని భార్య కిష్టమ్మ అల్లుడు విజయ్ లపై అదే గ్రామానికి చెందిన పెద్దగొల్ల నర్సింలు, అతని కుమారులు మొగులయ్య, రాములు, లక్ష్మణ్‌లు కులం పేరుతో దుషిస్తూ.. దాడి చేసి అత్యంత కిరాతకంగా గాయపరిచారన్నారు. మహిళ అని కూడా చూడకుండా దాడి చేస్తే ముఖ భాగం రెండుగా తెగిపోయిందన్నారు. ఇద్దరి భూము ల వొరం ఆనుకోని ఉండటం, భూముల మధ్య ఉన్న వాగు కాలువ నుండి గొల్ల నరసింహులు కుటుంబ సభ్యులు అక్ర మంగా మట్టి తవ్వకాలు నిర్వహిస్తుంటే అడ్డుకున్నందుకు అత్యంత దారుణంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారన్నారు. దళితులపై దాడికి పాల్పడి తీవ్రంగా గాయపరిచిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, హత్యాయత్నం కేసు పెట్టి కఠినంగా శిక్షించాలని బాధిత శివకుమార్ కుటుంబానికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

తొమ్మిదేండ్ల మోడీ ప్రజారంజక పాలనను ప్రజలకు చెప్పాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

నరేంద్ర మోడీ 9 ఏండ్ల ప్రజా రంజక పాలన గురించి ప్రజలకు క్లుప్తంగా తెలియజేయాలని ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు అలె భాస్కర్ రాజ్ అన్నారు. శనివారం సంగారెడ్డి పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో సంగారెడ్డి బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పోచారం రాములు ఆధ్వర్యంలో వివిధ మోర్చాల సంయుక్త సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అలె భాస్కర్ రాజ్, రాజేశ్వరరావు దేశ్పాండే హాజరై జ్యోతి ప్రజ్వలన, పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నేషనల్ హైవేలు, పట్టణ రహదారులతో పాటు వివధ రకాల సంక్షేమ పథకాల ద్వారా తెలంగాణ అభివృద్ధికి కేంద్రం తోడ్పడుతున్నదన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి సంక్షేమం చేయట్లేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు కిసాన్ సమాన్ నిధి ద్వారా రూ.6000 ఇస్తున్నదన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొండాపురం జగన్, విష్ణు వర్ధన్ రెడ్డి, రవిశంకర్, వీరన్న సురేందర్, పవన్, మందుల నాగరాజ్, కసినివాసు, రమేష్, పాపన్న, మల్లయ్య, సాయి, విజయ్ కుమార్, నరసింహారెడ్డి, గోపాల్, లక్ష్మి పాల్గొన్నారు.

నవతెలంగాణ
మెదక్
ఆదివారం 18 జూన్ 2023



దుర్గామాతను దర్శించుకున్న హైకోర్టు చీఫ్ జస్టిస్ ఉజ్జల్ బుయాన్ దంపతులు



నవతెలంగాణ-పాపన్నపేట

ఏడుపాయల వన దుర్గామాతను హైకోర్టు చీఫ్ జస్టిస్ ఉజ్జల్ బుయాన్ దంపతులు శనివారం దర్శించుకున్నారు. ఏడుపాయల దుర్గామాతను దర్శించుకునేందుకు ఏడుపాయలకు విచ్చేసిన వారికి ఆలయ ఈ.ఓ సారా శ్రీనివాస్, సిబ్బంది, అర్చక బృందం పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈ.ఓ వారికి శాలువాతో ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా, మెదక్ ఎస్పీ రోహిణి ప్రియదర్శిని మెదక్ అడిషనల్ ఎస్పీ సైదులు, ఉమ్మడి మెదక్ జిల్లా జడ్జిలు, మెదక్ సీఐ, పాపన్నపేట, కొల్చారం ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. .

బాధిత కుటుంబాలను పరామర్శించిన కత్తి కార్తిక గౌడ్

నవతెలంగాణ-చేగుంట



చేగుంట మండలం బి కొండాపూర్ గ్రామంలో శనివారం బాధిత కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ పరామర్శించారు. గ్రామానికి చెందిన మన్నె శ్రీనివాస్, పి. మల్లేశం, వి. మల్లేష్ యాదవ్ గడ్డం నాగయ్య, పెద్ద పోత బాబు, గడ్డం యాదమ్మలు మరణించారు. విషయం తెలుసుకున్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. అండగా తానున్నానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, ఎల్లం, శ్రీనివాస్, నాగరాజు, కొత్త దేవి రెడ్డి (బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్), సంజీవ్, కుమ్మరి రవీందర్, మిద్దె భూపాల్ గౌడ్, ఎల్లం, కుర్షిత్ ఖాన్, రామస్వామి, శ్రీను, జగన్, ఐరేని సాయితేజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభించిన సర్పంచ్



నవతెలంగాణ-చేగుంట

ఇప్పటివరకు గ్రామపంచాయతీ నిధులతో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ కాలువలను చాలావరకు అభివృద్ధి పనులు చేసుకున్నామని సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్ తెలిపారు. చేగుంట పట్టణ కేంద్రం పదవ వార్డులో గ్రామపంచాయతీ నిధుల నుంచి రూ.8 లక్షల వ్యయంతో ప్రవీణ్ ఇంటి నుంచి కమ్మరి పెంటయ్య చారి ఇంటి వరకు అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులను శనివారం ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ పదవ వార్డులో అండర్ డ్రైనేజ్ పనులు పూర్తి కాగానే సీసీ నిర్మాణం పనులు వెంటనే చేపడతామని, కాలనీవాసులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులు త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. ఇంకా ఎక్కడైనా సమస్యలు ఉంటే తమకు వెంటనే తెలియజేయాలని, ప్రజల సేవకే అంకితమై ఉన్నానని, సమస్యలు ఉంటే గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చి తమకు తెలియజేయాలని వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. సీసీ రోడ్డు, అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభించినందుకు కాలనీవాసులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలియజేసి, శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సురేష్, భూపాల్, వెంకట్, కాంట్రాక్టర్ ఆలీ, గల్లివాసులు ప్రవీణ్, జలీల్, షకీల్, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సాంబ రవి రాజు లేని లోటు తీర్చలేము

రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సాకలి సాయిలు

నవతెలంగాణ-టేక్మాల్




సాంబ రవి రాజు లేని లోటు తీర్చలేమని మెదక్ జిల్లా రజక సంఘం ఉపాధ్యక్షులు సాకలి సాయిలు అన్నారు. శనివారం మండల కేంద్రమైన టేక్మాల్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని, రాష్ట్ర అవతరణ అనంతరం తెలంగాణ రాష్ట్ర రజక సమితి పోరాటం ఏర్పాటు చేసి, సంఘం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చడం కోసం అనేక ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. రజకులను ఏకధాటిలోకి తీసుకురావడం కోసం అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్ మండల రజక సంఘం అధ్యక్షులు వై రమేష్, నాయకులు అన్వేష్, లక్ష్మణ్, సాయిలు, రవి, గంగారం సాయమ్మ, దుర్గమ్మలు పాల్గొన్నారు.

ప్రవేటు కార్పొరేట్ విద్యా సంస్థల్లో అధిక ఫీజులు అరికట్టాలి

వైఎస్ఆర్‌టీపీ వీవీ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.నరేష్

నవ తెలంగాణ-టేక్మాల్



ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో వసూలు చేస్తున్న అధిక ఫీజులను అరికట్టాలని, అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్‌టీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. నరేష్ ప్రభుత్వాన్ని కోరారు. టేక్మాల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నా జిల్లా అధికారులకు ఎందుకు పట్టడం లేదని ప్రశ్నించారు. అదేవిధంగా పేద విద్యార్థులకు విద్య హక్కుచట్టం ప్రకారం ప్రతి విద్యాసంస్థలో 25 శాతం ఉచిత విద్యను అందించాలని ఉన్నప్పటికీ రాష్ట్రంలో ఏ పాఠశాలలో కూడా అమలు చేయకపోవడం దారుణమన్నారు. విద్యాహక్కు చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా ప్రైవేట్ సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, ప్రైవేట్, విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో వైఎస్ఆర్‌టీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీమంత్, కార్తీక్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపా చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి



నవతెలంగాణ - చేగుంట

పౌర హక్కుల నేత, సామాజిక ఉద్యమకారులు రిటైర్డ్ ప్రొఫెసర్ హరగోపాల్, సంధ్యలపై, ప్రొపెసర్ కాశీంలపై ఉపా యాక్ట్ కింద కేసు నమోదు చేయడాన్ని బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు టప్ప భానుచందర్ తీవ్రంగా ఖండించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వెంటనే బేషరతుగా వారిపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ప్రజల హక్కుల కోసం పనిచేసే వారిపై కేసులు నమోదు చేయడం అంటే సామాన్యుడి తరఫున ఎవరూ నోరు మెదపకుండా భయపెట్టే వ్యూహంలో భాగమే అన్నారు. కేవలం కొద్దిమంది కుబేరుల చేతిలో బందీ అయిన నేటి పాలక ప్రభుత్వాలు ఉపాలాంటి నల్ల చట్టాలను నమ్ముకుంటాయి తప్ప, ప్రజాస్వామిక చర్చలను నమ్మవన్నారు. అయితే ఈ సమస్యకు పరిష్కారం ఉపా లాంటి చట్టాలను రద్దు చేయడమేనన్నారు. దేశంలో ఇలాంటి నల్ల చట్టాలను రద్దు చేస్తేనే బాగుంటుందని తెలిపారు.

రాజీవ్ గాంధీ ప్రమాద బీమా పథకం అందజేత

నవతెలంగాణ-చేగుంట



చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీరామ్ కాశయ్య ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మరణించారు. విషయం తెలుసుకున్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి శనివారం కాశయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ భరోసా కల్పిస్తూ కుటుంబ సభ్యులకు రాజీవ్ గాంధీ ప్రమాద బీమా పథకం కింద రూ. 2 లక్షల చెక్కును శ్రీరామ్ కాశయ్య భార్య పెంటమ్మకు నేరుగా అందజేశారు. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త మనోధైర్యాన్ని కోల్పోవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని, ప్రతి కార్యకర్తను కాపాడుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వడ్ల నవీన్, పుర్ర ఆగం, గ్రామస్తులు, పాల్గొన్నారు.

మన ఊరు మనబడి పనుల పరిశీలన



నవతెలంగాణ-చిలిపిచేడ్

మనఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాల అజ్జమరి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మండల నోడల్ ఆఫీసర్ విట్టల్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. పాఠశాలలో జరుగుతున్న పనులను పరిశీలించారు. పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ ఇంకా పనులను వేగవంతం చేయాలని పాఠశాల చైర్మన్‌కు సూచించారు. మంగళవారం పాఠశాల ప్రారంభోత్సవం ఉన్నందున అప్పటివరకు పాఠశాలను సిద్ధం చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్, ఎస్ఎంసి చైర్మన్ మల్కనీ వీరస్వామి , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలో గిరిజన తండాల అభివృద్ధి











పలు గ్రామా పంచాయతీ భవనాల నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-నర్సాపూర్

బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే గిరిజన తండాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాయని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. శనివారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నర్సాపూర్ మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామంలో రూ.12 లక్షలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. మండల పరిధిలోని ఎల్లారెడ్డి గూడ తండా రంజాతాండా, తుల్జరంపేట్ తండాలకు ఎస్టీ ఎస్ డి ఎఫ్ నిధుల నుంచి ఒక్కో గ్రామపంచాయతీ భవనానికి రూ.20 లక్షలు మంజూరయ్యాయి. అదేవిధంగా తిరుమలాపూర్, మంతూర్, మహ్మదాబాద్, ఆత్మపూర్, గుడెం గడ్డ. గ్రామ పంచాయతీలకు ఎంజిఎన్ఆర్ విధుల నుంచి ఒక్కో గ్రామపంచాయతీకి రూ.20 లక్షలు మంజూరు కాగా ఆయా గ్రామాలను. ఎమ్మెల్యే మదన్ రెడ్డి పర్యటించి. మహిళ కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డితో కలిసి పంచాయతీ భవనాల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం తుల్జారంపేట్ తండాలో నిర్వహించిన గిరిజన దినోత్సవం లో. ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ గిరిజనులను రాజకీయంగా ఆర్థికంగా అభివృద్ధి పరచాలనే ఉద్దేశంతో గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా తీర్చి దిద్దాన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేయడం వల్ల ప్రతి గ్రామపంచాయతీలో గిరిజనులే సర్పంచులుగా ఉన్నారని ఎమ్మెల్యే మదన్ రెడ్డి గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నర్సాపూర్ నియోజకవర్గంలో ప్రతి గిరిజన తండాకు బీటీ రోడ్లు. సీసీ రోడ్లు వేయడం జరిగిందన్నారు. గిరిజనుల అభివృద్ధి ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు . ఈ కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శివకుమార్, మండల పార్టీ అధ్యక్షులు భోగచంద్రశేఖర్, సర్పంచుల పోరం మండల అధ్యక్షులు జితేందర్ రెడ్డి, సర్పంచులు సేనాధిపతి ,లావణ్య రవి, కరుణాకర్, కృష్ణ అంజలి వెంకన్న, సంతోషా బిక్యా నాయక్, నాయకులు పంబల బిక్షపతి, ఆంజనేయులు గౌడ్, తదితరులు ఉన్నారు.

గిరిజన తండాల్లో నూతన గ్రామపంచాయతీ భవనాలకు శంకుస్థాపన

నవ తెలంగాణ-రేగోడు

గిరిజన దినోత్సవం సందర్భంగా అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ శనివారం రేగోడు మండలంలోని పెద్ద తండా, సంగమేశ్వర తండాల్లో నూతన గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం కోసం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అందులో భాగంగానే లింగంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే సమక్షంలో కొంత మంది యువకులు బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకొని బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి తమ పార్టీ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బుచ్చయ్య, మండల ప్రధాన కార్యదర్శి రమేష్, సర్పంచుల పోరం మండల అధ్యక్షుడు రవీందర్, పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, బీఆర్ఎస్ పార్టీ రేగోడు గ్రామ అధ్యక్షుడు రాచోటి సుభాష్ సర్పంచులు నర్సింలు, సిద్ధారెడ్డి, తుకారం, సుమంత్ వినోద్ కుమార్, ఎంపీటీసీ నర్సింలు, నాయకులు రాధా కిషన్ గుప్తా, భూమిరెడ్డి, కృష్ణమూర్తి యాదవ్, పూల్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

పెద్ద తాండాలో ఉత్సాహంగా గిరిజనోత్సావాలు

నవతెలంగాణ-నార్సింగి

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నార్సింగి మండలంలోని పెద్ద తాండాలో గిరిజనోత్సవం ఘనంగా నిర్వహించారు. నార్సింగి ఎంపిపి సబిత రవీందర్ అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన మహిళలతో కలిసి ఎంపిపి సుజాత, వైస్ ఎంపిపి సబిత, ప్రత్యేక అధికారిని సుల్తానాలు సాంప్రదాయ నృత్యాలు చేశారు. అనంతరం గిరిజన పాటలపై నృత్యాలు చేస్తూ ర్యాలీ గా గిరిజనుల దైవం సేవాలల్ దేవాలయానికి బయలుదేరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుడి పూజారులను సన్మానించారు. గిరిజన తండా నుంచి గ్రామ పంచాయితీగా మార్చి తమ చిరకాల వాంఛను తీర్చడం, అనంతరం పెరిగిన ఆత్మగౌరవం, జరిగిన అభివృధి గురించి, గిరిజనులకు ప్రభుత్వం కల్పిస్తున్న పది శాతం రిజర్వేషన్, హైదరాబాద్‌లో గిరిజన భవన నిర్మాణం గురించి వక్తలు ఈ సందర్భంగా ప్రత్యేకంగా వివరించారు. అనంతరం క్రీడా కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సబిత, వైస్ ఎంపిపి సుజాత, ఎంపీఓ సతీష్, పెద్ద తాండా సర్పంచ్ చత్రియా నాయక్, ప్రత్యేక అధికారిని సుల్తానా, పంచాయితీ కార్యదర్శి బాలు, ఫీల్డ్ అసిస్టెంట్ సిద్ధిరాములు, వార్డు సభ్యురాలు కవిత, సోనీ, శ్యామల, చందర్, ఆంగన్వాడి టీచర్ వినోద గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జూన్ 18 నుంచి 27 వరకు బస్సు జాత
- ఇండ్ల నిర్మాణానికి కేంద్రం రూ.10 లక్షలు, రాష్ట్రం రూ.5 లక్షలు ఇవ్వాలి
- ప్రజాసంఘాల జిల్లా కన్వీనర్ బసవరాజు



నవ తెలంగాణ-మెదక్ టౌన్

నిరుపేద కుటుంబాలకు రాష్ట్రంలో ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్‌లు కేటాయించాలని ప్రజాసంఘాల జిల్లా కన్వీనర్ బసవరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక బస్సు జాతను రాష్ట్రవ్యాప్తంగా జూన్ 18 నుంచి 27 వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ విషయమై ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన పేద ప్రజలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చడం లేదని, అలాగే ఇల్లు కట్టుకుంటున్న వారికి మూడు లక్షల ఆర్థిక సహాయం ఇస్తామని చెప్పినప్పటికీ ఎక్కడ కూడా అమలు జరగడం లేదన్నారు. రాష్ట్రంలో 26 జిల్లాలో 61 కేంద్రాలలో 48 వేల మంది పేదలు గుడిసెలు వేసుకొని నివాసముంటున్నారన్నారు. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు దాటుతున్న ఇంకా ఊరికి చివర గుడిసెలు వేసుకుని బతుకుతున్నారన్నారు. స్థలాలు లేక వెట్టి చాకిరి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఏటా పథకాలు చిరుజల్లుల కురిపిస్తున్నా ఆ పథకాలు ఎక్కడ కూడా అమలుకాకుండా నీరుగారి పోతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరుపేదలకు మద్దతుగా జూన్ 18 నుంచి 27 వరకు బస్సు జాతాను నిర్వహిస్తున్నామన్నారు. ఈ బస్సు జాతలో ప్రజల సమస్యలు తెలుసుకొని పోరాటాలకు సిద్ధమవుతామన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల పట్ల చలించి, ఇవ్వాల్సిన స్థలాలు వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేశం, నాయకులు దేవయ్య పాల్గొన్నారు.

ఆర్టీసీ సంస్థలో ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

- ఆర్టీసీ సంస్థలో ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి
- అధికారుల వేధింపులు తగ్గించాలి
- సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ




నవ తెలంగాణ-మెదక్ టౌన్

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ)లో రాష్ట్ర ప్రభుత్వం ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి కే నర్సమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా వయోపరిమితి ముగిసిన వారిని రిటైర్డ్ అయిన తర్వాత కొత్త పోస్టులను భర్తీ చేయకపోవడంతో ఉన్న ఉద్యోగులపైననే అధిక పని భారం పడుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ సంస్థలో ప్రైవేటు, గవర్నమెంట్ డ్రైవర్లు, కండక్టర్లు ఉన్నప్పటికీ బస్సులు అవసరానికి తగినట్టుగా డ్రైవర్లు, కండక్టర్లు లేకపోవడంతో అనేక మానసిక ఒత్తిళ్లకు ఆర్టీసీ ఉద్యోగులు గురవుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కంటిన్యూగా డ్రైవింగ్ పనిలో ఉండడంతో పని ఒత్తిడి పెరిగి కనీసం మధ్యాహ్నం భోజనం చేయడానికి కూడా సమయం దొరకడం లేదన్నారు. నిరంతరాయంగా రాత్రి వరకు విధులు నిర్వహించడంతో పని చేస్తున్న సమయంలో వారికి అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. అలాగే డ్రైవింగ్‌పై కంట్రోలింగ్ తప్పుతుందని, దీంతో ప్రయాణికులకు ఆందోళనకు గురి కావాల్సి వస్తుందన్నారు. రాత్రి, పగలు నిరంతరాయంగా పనిచేయడంతో ఉద్యోగులు అలసిపోతూ మానసిక ఒత్తిళ్ల ఎదుర్కొంటున్నారని ఆమె పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆర్టీసీ సంస్థలో డ్రైవర్లు, కండక్టర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సంగారెడ్డి పట్టణంలో చెత్త సమస్యను పరిష్కరించాలి

- మున్సిపాలిటీకి శాశ్వత దంపింగ్ యార్డ్ లేకపోవడం పాలకుల నిర్లక్ష్యమే
- సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలో నెలకొన్న చెత్త సమస్యకు వెంటనే పరిష్కారించాలని, గ్రేడ్ వన్ మున్సిపాలిటీగా పేరుందిన సంగారెడ్డి మున్సిపాలిటీకి శాశ్వతమైన డంపింగ్ యార్డు లేకపోవడం పాలకుల నిర్లక్ష్యమేనని గొల్లపల్లి జయరాజ్ అన్నారు. ఈ మేరకు సీపీఎం ఆధ్వర్యంలో శనివారం జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గొల్లపల్లి జయరాజ్ మాట్లాడుతూ సంగారెడ్డి పట్టణంలో చెత్త సేకరణ నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో అధికారులు ఉన్నా ఎలాంటి చర్య తీసుకోకపోవడం సరికాదని తెలిపారు. దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్న వేళ ఎక్కడికక్కడ చెత్త పేరుకు పోయి తీవ్ర దుర్గంధం వెదజల్లుతున్నా పట్టించుకుని నాథుడే లేదని తెలిపారు. పట్టణంలో ప్రతిరోజు 55 మెట్రిక్ టన్నుల చెత్తను సేకరిస్తున్నప్పటికీ వీటికి సరిపడా డంపింగ్ యార్డ్ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వర్షాకాల ప్రారంభ రీత్యా అంటువ్యాదులు ప్రబలకుండా అధికారులు స్పందించి చెత్త సేకరణకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బాణామతి పేరుతో దాడికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలి

- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాణిక్యం

నవతెలంగాణ-సంగారెడ్డి



ఆధునిక కంప్యూటర్ యుగంలో మూఢనమ్మకాల పేరుతో దళిత బలహీన వర్గాలపై అత్యంత కిరాతకమైన దాడులు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాణిక్యం అన్నారు. అమాయకులపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సదాశివపేట మండలం కోల్కూర్ గ్రామంలో చేతబడి బాణామతి చేస్తున్నారనే నెపంతో దళిత బలహీన వర్గాలకు చెందిన వారిని గ్రామ పంచాయతీ వద్ద తలకిందులుగా కట్టేసి అత్యంత కిరాతకంగా దాడికి పాల్పడడాన్ని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) తీవ్రంగా ఖండిస్తుందన్నారు. గ్రామంలో ఒకరికి సుస్తీ అయితే మంత్రగాని దగ్గరికి వెళితే మీ గ్రామంలో చేతబడి బాణామతి చేసే వాళ్ళు ఉన్నారని చెప్పడంతో మాదిగ కులానికి చెందిన ముత్తంగి యాదయ్య, శ్యామలను శనివారం గ్రామపంచాయతీ వద్ద కట్టేసి తీవ్రంగా దాడి చేసినారన్నారు. ఒక ముదిరాజ్ కులానికి చెందిన అతడిని కూడా కొట్టేందుకు ప్రయత్నించగా అతను అక్కడి నుంచి పారిపోయారన్నారు. గ్రామంలో ఎవరైనా పోలీసులగాని ఇతరుల గాని చెప్తే వారిని కూడా వదిలేది లేదని బెదిరింపులకు పాల్పడ్డారన్నారు. సదాశివపేట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బాధితులను అక్కడ నుంచి తరలించారన్నారు. మూఢనమ్మకాల పేరుతో అమాయకులైన వారిపై చాలా దుర్మార్గంగా దాడులకు పాల్పడడం దారుణమన్నారు. ప్రపంచమంతా కంప్యూటర్ యుగంలో మునిగితేలాడుతుంటే ఇంకా చేతబడి బాణామతి మూఢ నమ్మకాల పేరుతో అత్యంత దుర్మార్గమైన చర్యలకు పాల్పడుతున్నారన్నారు. ఈ దాడులన్నీ దళితులు బలహీన వర్గాలపైనే జరుగుతున్నాయని అన్నారు. జిల్లా ఉన్నత అధికారులు వెంటనే జోక్యం చేసుకొని బాధితులకు రక్షణ కల్పించాలని, దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయా లని, కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ డిమాండ్ చేస్తుంద న్నారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రభుత్వం విస్తృతంగా ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాణిక్యం కోరారు.

చంద్రుతండాలో గిరిజనోత్సవాలు



నవతెలంగాణ-టేక్మాల్ : మండల పరిధిలోని చంద్రుతాండాలో శనివారం గిరిజనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పాల్గొని గిరిజన సంప్రదాయాల్లో భాగంగా తలపాగా ధరించి వారితోపాటు నృత్యాలు చేశారు. అనంతం గిరిజనుల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పోడు భూములకు పట్టాలు ఇవ్వడం జరుగుతుందని అలాగే తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలో గుర్తించి అభివృద్ధికి పాటుపడుతున్నామన్నారు. కేసీఆర్ నాయకత్వాన్ని బలపరిచి ఆయనను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఆయా రంగాలలో పనిచేస్తున్న వారిని గుర్తించి సన్మానించారు.


ప్రమాదవశాత్తు చెరువులో పడి యువకుడు మృతి

నవతెలంగాణ-హవెలిఘనపూర్



చెరువులో చేపల వల నేర్చుకోవడానికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో నీట మునిగి యువకుడు మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం యేసు రాజు (27) హవేలీ ఘనాపూర్ చెరువులో చేపల వల నేర్చుకోవడానికి వెళ్లి ప్రమాదవశాత్తు నీట మునిగి మరణించారు. మృతుడి భార్య రాధిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ రాజు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతునికి కుమారుడు, కూతురు ఉన్నారు.

అధిక ఫీజులు తీసుకుంటున్న ఢిల్లీ కార్పొరేట్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి



నవ తెలంగాణ-సిద్దిపేట : అత్యధిక ఫీజులు తీసుకుంటున్న ఢిల్లీ కార్పొరేట్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొండం సంజీవ్ కుమార్ విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ సిద్దిపేట పట్టణంలో ఎలాంటి పర్మిషన్ లేకుండా నడుస్తున్న ఢిల్లీ కార్పొరేట్ స్కూల్ , అత్యధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఎల్ కే జి పిల్లలకు సుమారు లక్ష రూపాయల ఫీజును తీసుకుంటున్నారన్నారు. విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. స్కూల్ పైన చర్యలు తీసుకోకపోతే విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయంబర్స్మెట్స్‌ను విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి

నవతెలంగాణ-చేర్యాల

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేర్యాల మండల కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో శనివారం ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా తాటికొండ రవి హాజరై మాట్లాడుతూ నూతన అకాడమిక్ ప్రారంభం అయిందని స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల కాకపోవడంతో ఉన్నత విద్యకు వెళ్ళే విద్యార్థి, విద్యార్థినిలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. కళాశాలల్లో పూర్తి మొత్తం ఫీజులు కట్టండి అంటూ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని, దీని కారణంగా పేద, మధ్యతరగతి విద్యార్థులు ఫీజులు కట్టలేక వారి విద్యా భవిష్యత్తు నాశనం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా ఐదు వేల కోట్ల రూపాయలు పెండింగ్ ఉన్నాయన్నాయని, బీఆర్ఎస్ ప్రభు త్వం విద్యార్థులకి తీరని అన్యాయం చేస్తుందని, విద్యార్థుల బంగారు భవిష్యత్తు నాశనం కాకుండా ప్రభుత్వం చొరవ చూపి వెంటనే పెండిగ్‌లో ఉన్న ఐదు వేల కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షకార్యదర్శులు రెడ్డమైన అరవింద్, దాసరి ప్రశాంత్, జిల్లా ఉపాధ్యక్షులు ఆముదాల రంజిత్ రెడ్డి, సహాయ కార్యదర్శి నాచారం శేఖర్, చేర్యాల డివిజన్ కార్యదర్శి భాస్కర్, నాయకులు మధు, కిరణ్ పాల్గొన్నారు.



21లోగా తారు వేయకపోతే ధర్నాకు దిగుతాం



నవతెలంగాణ-దుబ్బాక

లచ్చపేట వార్డు శివార్లలోని దుబ్బాక-లచ్చపేట వెళ్లే దారిలో గల చెరువు మత్తడి వద్ద నూతనంగా నిర్మిస్తున్న కల్వర్టుపై తారు రోడ్డు వేయకపోవడంతో తమ ఇళ్లలోకి విపరీతమైన దుమ్ము ధూళి వచ్చి పడుతుందని, దీంతో ఇక్కడున్న 20 కుటుంబాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ సర్పంచ్ అంబ్యాద సిద్దిరాములు అన్నారు. ఈ నెల 21వ తేదీలోగా తారు రోడ్డు వేయకపోతే లచ్చపేట వాసులంతా కలిసి ఎమ్మార్వో కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. ప్రజారోగ్యానికి సంబంధించిన విషయాన్ని అటు అధికారులు ఇటు కాంట్రాక్టర్లు తీవ్ర నిర్లక్ష్యాన్ని వహిస్తున్నారని మండిపడ్డారు. శనివారం దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట వార్డులో నూతనంగా నిర్మిస్తున్న కల్వర్టుపై తారు రోడ్డు వేయాలని నిరసిస్తూ లచ్చపేట వాసులు రోడ్డుపై బైఠాయించారు. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఘటనాస్థలికి చేరుకున్న దుబ్బాక పోలీసులు వార్డు ప్రజలను సముదాయించి ట్రాఫిక్ క్లియర్ చేశారు.



అధైర్య పడొద్దు.. అండగా ఉంటా



నవతెలంగాణ - దౌల్తాబాద్

మండల పరిధిలోని సూరంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బొల్లం లింగం అప్పుల బాధతో గత మూడు రోజుల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేయగా చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ మంత్రి తనయుడు చెరుకు శ్రీనివాస్‌రెడ్డి శనివారం అంతిమయాత్రలో స్వయంగా పాడెమోశారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్యపడవద్దని, కాంగ్రెస్ పార్టీ పక్షాన బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు. గొడుపల్లి మాజీ ఎంపీటీసీ మద్దెల స్వామి, బండారు లాలు, ముత్యం పేట గ్రామ అధ్యక్షుడు రమేష్, యాదగిరి, కిషన్, భూపాల్ తదితరులున్నారు.

వసతుల కోసం నిర్వాసితుల నిరీక్షణ

- రోడ్లకే పరిమితమైన ప్లాట్ల పంపిణీ







నవతెలంగాణ -గజ్వేల్

సర్వస్వం కోల్పోయిన తమకు గజ్వేల్‌లో అన్ని సౌకర్యాలు కల్పిస్తారనే ఆశతో ఇక్కడకు వచ్చామని, అన్ని విషయాల్లో నిరీక్షణకు, నిర్లక్ష్యానికి గురవుతున్నామని నిర్వాసితులు ఆవేదన చెందుతున్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఉన్న మల్లన్న సాగర్ కాలనీలో వసతులు లేక నిర్వాసితులు అవస్థలు పడుతున్నా ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. మొత్తం ఏడు గ్రామాలు, మరో ఆరు మధుర గ్రామాలు మల్లన్న సాగర్ ప్రాజెక్టులో సర్వస్వం కోల్పోయారు. గ్రామాల్లో చాలామందికి పూర్తిస్థాయిలో పరిహారం రాలేదంటున్నారు. వేముల గట్టు గ్రామంలో 800 ఇళ్ల స్థలాలు ఇవాల్సి ఉండగా కేవలం 408 మందికి మాత్రమే ఇచ్చారని నిర్వాసితులు తెలిపారు. 18 ఏళ్ల, 65 ఏళ్ల దాటిన వారికి రావలసిన రూ 7.50 లక్షల ప్యాకేజీ ఇంతవరకు రాలేదన్నారు. సమస్యలు తీర్చాలని ఆర్డిఓ కలెక్టర్ కార్యాలయం చుట్టూ నిత్యం తిరుగుతున్నామని అయినా అధికారులు స్పందించడం లేదని కన్నీరు పెడుతున్నారు. తాతలు ముత్తాతలు సంపాదించిన ఆస్తులను మల్లన్న సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి త్యాగం చేస్తే మా త్యాగానికి విలువ లేకుండా అయిపోయిందని నిర్వాసితులు ఆవేదన చెందుతున్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో భూసేకరణ విషయంలో అధికారులు ఎంతో శ్రద్ధ చూపారు. అధికారులు ఇప్పుడు నిర్వాసితుల కాలనీలో కనీస సౌకర్యాలు ఏర్పాటు శ్రద్ధ చూపడం లేదని విమర్శలు వస్తున్నాయి. ప్రాజెక్టు నిర్మాణంలో తొగుట మండలం పల్లె పహాడ్, వేముల గట్టు ఏటిగడ్డ కిష్టాపూర్, తండా, కొండపాక మండలం సింగారం, ఎర్రవల్లి తదితర గ్రామాల ప్రజలకు గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ముత్రాజ్పల్లి సంగాపూర్ సమీపంలో దాదాపు 600 ఎకరాల్లో గ్రామాలకు పునర్నిర్మాణం చేశారు. కొందరికి రెండు పడకల గదులు కేటాయించగా మరికొందరికి స్థలాలు తీసుకొని ఇల్లు నిర్మించుకుంటున్నారు. కాలనీలో అంతర్గత రహదాలకు విరువైపులా నిర్మించిన కాలువలు చాలా చోట్ల కూలిపోయాయి. మరమతులు చేయకపోవడంతో చెత్త పేరుకుపోయింది. మురికి మురుగు పారటం లేదు. దీంతో ఆ ప్రాంతమంతా దుర్వాసన వ్యాపిస్తుంది. పల్లె పహాడ్, వేముల గట్టు మీదుగా లింగరాజు పల్లి నుంచి వర్గల్ ప్రధాన రోడ్డు వరకు నిర్మించిన రహదారులు డివైడరు ఏర్పాటు చేశారు. స్ట్రీట్ లైట్ మాత్రం ఏర్పాటు చేయలేదు. దీంతో రాత్రి వేళలో అంధాకారంగా మారిందని స్థానికులు మండిపడుతున్నారు. అంతేకాకుండా తాగునీటి కోసం నిలువ ఉంచుకునేందుకు ట్యాంకుల నిర్మాణం అర్ధాంతంగా నిలిచిపోయింది. పనులు పెండింగ్లో పడిపోయాయి. అధికారులు పనుల్లో వేగవంతం చేయడం లేదు. ప్లాట్లు పంపిణీ చేస్తామని అధికారులు రోడ్లు వేసి స్తంభాలు బిగించి వదిలిపెట్టారు. ఇంకా చాలా గ్రామాల్లో ప్లాట్ల పంపిణీ పూర్తి కాలేదు. నిర్మాణం చేపట్టిన కాలనీలో సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఇటీవల జిల్లా కలెక్టర్ గజ్వేల్ లో సమీక్ష పెడితే ఆర్ అండ్ ఆర్ కాలనీ ప్రజాప్రతినిధులు, నిర్వాసితులు సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకుపోయారు. దీనిపై స్పందించిన కలెక్టర్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. పనులు వేగవంతం చేయాలని సూచించారు.

ఎర్రవల్లి పాఠశాలకు విరాళం



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ మండలంలోని ఎర్రవల్లి ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యా వలంటీర్లకు వేతనాలు అందించడానికి తమ వంతు సాయంగా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి పాఠశాలకు రూ.50 విరాళం ప్రకటించారు. శనివారం సర్పంచ్ భాగ్య బిక్షపతి స్థానిక నాయకులతో కలిసి అంజన్న వద్దకు వెళ్లి విషయం చెప్పగా స్పందించి తన సాయాన్ని అందజేశారు. అలాగే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి డిప్యూటేషన్ పై ఉపాధ్యాయులను ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్, నాయకులు అంజిరెడ్డి గారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గీసు మల్లేశం,నాయకులు శ్రీశైలం,నవీన్ రెడ్డి, రామచంద్రారెడ్డి, నవీన్ ,తదితరులున్నారు.

ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ



నవతెలంగాణ - సిద్దిపేట

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, జిల్లా పరీక్షల విభాగం కార్యదర్శి ఎస్.భగవంతయ్య, కౌన్సిలర్ పూర్ణిమ ఎల్లం యాదవ్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన జరుగుతున్నదనీ, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను పాఠశాలకు సక్రమంగా పంపించాలని కోరారు. త్వరలో విద్యార్థులకు రెండు జతల దుస్తులు అందించనున్నామని, మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు జె. శ్రీనివాస్, ఉపాధ్యాయులు జి.తిరుపతిరెడ్డి, రమాదేవి, సంధ్యారాణి ఆంజనేయులు, శ్రీనివాస్ గౌడ్ ,దామోదర్, అంజిరెడ్డి, మల్లయ్య, ప్రభాకర్ ,కౌసర్ సుల్తానా, సుమిత్ర, గంగా భగీరత, కరుణా దేవి, బాల్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

వైద్యరంగంలో గణనీయమైన పురోగతి

- మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ- గజ్వేల్

తెలంగాణ రాష్ట్రం వైద్యరంగంలో గణనీయమైన పురోగతి సాధించిందని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామానికి చెందిన సిద్ధోళ్ల లక్ష్మీ గతంలో అనారోగ్యంతో బాధపడి హాస్పిటల్స్ చేరి వైద్యం తీసుకుంది. వారికి హాస్పిటల్స్ ఖర్చుల నిమిత్తం మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ మంత్రి హరీష్ రావు సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.60 వేల చెక్కును మంజూరు చేయించి శనివారం అందజేశారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ చాడ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులుబి రమేష్ గౌడ్, అహ్మద్, నిజామోద్దీన్, బాలయ్య, నరేష్, రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం



నవతెలంగాణ-నంగునూరు: దాతల సహకారం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారి ప్రసాద్ రెడ్డి అన్నారు. శనివారం నంగునూరు మండలం మగ్దుంపూర్ ప్రాథమిక పాఠశాలలో సిద్దిపేటకు చెందిన దాత యంసాని శ్రీనివాస్ పేద విద్యార్థులకు దుస్తులు, పలుకలు, పెన్నులు, ప్లేట్లు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు బండారి ప్రసాద్ రెడ్డి దాతను ఘనంగా సన్మానించారు. కార్య క్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు కె. నారాయణ ఎం.డి. హర్షద్, పి. విజయలక్ష్మి పాల్గొన్నారు.

నిరుపేద యువతి పెళ్లికి సాయం



నవతెలంగాణ-తొగుట

పుట్టిన ఉరి మీద మమకారంతో నిరుపేద యువతి పెళ్లికి రూ.లక్ష ఆర్థిక సహాయం చేశాడు. శనివారం మండలంలోని గోవర్ధనగిరి గ్రామానికి చెంది న హిరుకోటి బాలయ్య గత నలభై సంవత్సరాల క్రితం హైదరాబాద్ నగరానికి వలస వెళ్ళాడు. బాల య్య కుటుంబం పుట్టిన ఉరి మీద మమకారంతో అదే గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం తోయేటి కనకవ్వ.కి.శే. కిష్టయ్య కూతురు మమత వివాహనికి బంగారం, లక్ష రూపాయల ఆర్థిక సహా యం,యువతికి అందచేశారు.అనంతరం గోవర్ధన గిరి గ్రామ యువకులు సర్పంచ్ తోయేటి ఎల్లయ్యతో కలిసి బాలయ్యను శాలువా కప్పి సన్మానం చేశారు. గ్రామ సర్పంచ్ తోయేటి ఎల్లయ్యనంట స్వామి రెడ్డి, మండల కనకయ్య, పరమేశ్వర్ రెడ్డి, నంట స్వామిరెడ్డి, గుల్ల రాజు, గడ్డం రాఘవులు, పరమేశ్వర్, మండల కుమార్, రాజు,బాషమియా, అనిల్ పాల్గొ న్నారు.

11వ వార్డులో నూతన ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 11వార్డులో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌ను నూతనంగా ఏర్పాటు చేశారు. శనివారం బీసీ కాలనీ వాసులకు పరిసర ప్రాంతాలకు లోఓల్టేజ్ సమస్యను అధిగమించడం కోసం సత్య సాయి మందిరం వద్ద నూతన ట్రాన్స్ఫార్మర్‌ను ఏర్పాటు చేసి 11వ వార్డు కౌన్సిలర్ గంగిశెట్టి చందన రవీందర్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో విద్యుత్ అధికారులు బాబురావు, బాలరాజు,నరేష్ మరియు వార్డ్ ప్రెసిడెంట్ పిట్ల కుమార్ ,బాలకుమార్ ,మహేష్ గౌడ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య నిర్వహణలో సిద్దిపేట ప్రథమ స్థానం



నవతెలంగాణ - సిద్దిపేట: పట్టణ ప్రగతి సంబురాలలో భాగంగా రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు చేతుల మీదుగా లక్ష నుండి మూడు లక్షల జనాభా గల మున్సిపాలిటీలో సాలీడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణలో సిద్దిపేట బెస్ట్ మున్సిపాలిటీ గా ప్రథమ స్థానంలో నిలిచింది. వార్డును మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు అందుకున్నారు. రాష్ట్రం లో ఎక్కడ లేని విధంగా స్వచ్ఛ బడిని నిర్వహిస్తున్న కౌన్సిలర్ దీప్తి నాగరాజు (39 వార్డు) ని శాలువాతో సన్మానించారు. బండి బాలవ్వ (పబ్లిక్ హెల్త్ వర్కర్) ఉత్తమ పారిశుద్ధ్య కార్మికురాలిగా ప్రశంస పత్రం , పట్టణప్రగతి అవార్డు, రూ 5000 నగదును కేటీఆర్ అందజేశారు.

మంత్రిని కలిసిన గజ్వేల్ నేతలు



నవతెలంగాణ- గజ్వేల్: రాష్ట్రఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు నివాసంలో గజ్వేల్ నేతలు మర్యాద పూర్వకంగా కలిసి తిరుపతి ప్రసాదం అందజేయడం జరిగింది. కార్యక్రమంలో సీనియర్ నయకులు గోడుగు స్వామి , గజ్వేల్ మండల బిసి సెల్ అధ్యక్షులు పురం ఆంజనేయులు, పురం గణేష్ ,పురం అనిల్, తదితరులు పాల్గొన్నారు.

అసలు నాయకుడెవరు?

- దుబ్బాక నియోజకవర్గంలో పోటాపోటీగా ప్రచారాలు
- తామంటే తాము ఎమ్మెల్యే అభ్యర్థులమంటున్న లీడర్లు
- తిరిగి దుబ్బాకలో కాంగ్రెస్ విజయం సాధించేనా?
- అయోమయంలో కార్యకర్తలు
- త్రిముఖ పోరులో నికార్సైన లీడర్ ఎవరు?
- యాత్రల పేరిట గ్రామాల్లో పర్యటనలు





నవతెలంగాణ-దుబ్బాక రూరల్

దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీపై బహిరంగంగా విమర్శలు రావడం ఉమ్మడి మెదక్ జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం దుబ్బాకలో కాంగ్రెస్ లీడర్లు ప్రజల్ని మచ్చిక చేసుకోలేక పోతున్నారని ఆపార్టీ సీనియర్ లీడర్స్ బహిరంగంగా మాట్లాడుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ గుర్తుపై నియోజకవర్గంలో పన్యాల శ్రావణ్ కుమార్ రెడ్డి హాత్ సే హాత్ జోడో యాత్ర, చెరుకు శ్రీనివాస్ రెడ్డి దుబ్బాక నియోజకవర్గ ఆత్మగౌరవ యాత్ర, కత్తి కార్తీక గౌడ్ జోడో యాత్ర పేరిట ప్రజల్ని కలుస్తూ ప్రచారం చేస్తున్నారే తప్ప ఆ పార్టీ హయాంలో జరిగిన నియోజకవర్గ అభివృద్ధిని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోతున్నారు. ఎన్నికలు ఎప్పుడూ వచ్చినా తామంటే తాము ఎమ్మెల్యే అభ్యర్థులమని చెబుతున్నారే తప్ప ప్రజల నాడీ, కార్యకర్తలు బాధలు, కష్టాలను ఇక్కడి నేతలు అంటిముట్టనట్టుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు పార్టీలో వినిపిస్తున్నాయి. దీంతో ఎప్పుడూ ఏ నాయకుడు ప్రచారానికి పిలుస్తారో, ఎవరూ ఎక్కడికీ వెళ్లాలో తెలియక కాంగ్రెస్ కార్యకర్తలు అయోమయంలో ఉన్నారు. యాత్రల పేరిట జరిగే ప్రచారాల్లో పట్టుమని పదిమంది కార్యకర్తలు లేకుండానే గ్రామాల్లో ప్రచారాలు సాగిస్తున్నారు. కారులోంచి దిగి పోటీకి ఫోజులు ఇచ్చి ప్రచారాలు చేస్తున్నామంటూ ఆర్భాటాలే ఎక్కువగా కనిపిస్తుందటం గమనార్హం. దుబ్బాకలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న ఓటు బ్యాంకింగ్ సాధించుకోవడానికి ఇక్కడి లీడర్లు నానతంటాలు పడుతున్నా ప్రజల బాగోగులను, కష్ట సుఖాలను పంచుకోవడంలో ఇంకా ఈ నేతలు వెనుకంజలోనే ఉన్నారు. సమయం వచ్చినప్పుడు మాత్రమే ఉద్యమం, పోరాటాలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తున్నారనే విమర్శలు ప్రజల్లోంచి వినిపిస్తున్నాయి. ఇక ఈ పరిస్థితుల్లో దుబ్బాక లో తిరిగి కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకింగ్ సాధించేనా అన్న సందేహాలు కాంగ్రెస్ శ్రేణుల్లో తలెత్తుతున్నాయి. ఇప్పటికే దుబ్బాక తెరపై ముగ్గురు లీడర్లు కనబడటంతో త్రిముఖ పోరులో ఎవరికీ వారే ఏమునా తీరే అన్న చందంగా పార్టీ కార్యకలాపాలు సాగిస్తున్నారు. దీంతో దుబ్బాక కాంగ్రెస్ కార్యకర్తల్లో ఆందోళన అయోమయం మొదలైంది. నికార్సైన కాంగ్రెస్ లీడర్ కోసం అటు సీనియర్ లీడర్లు, కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు ఎదురు చూస్తున్నారు.

గిరిజన సంక్షేమానికి ప్రభుత్వం కృషి



నవతెలంగాణ-నంగునూరు

గిరిజన అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టారని జడ్పీటీసీ తడిసిన ఉమ, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం నంగునూరు మండలం జేపీ తండాలో గిరిజన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సంతుసేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం గ్రామ సభ చేపట్టి తెలంగాణ రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండాలనూ గ్రామ పంచాయతీ లుగా చేసిన ఘనత సీఎం కేసీఆర్ దే అన్నారు.సర్పంచ్ బిక్షపతి నాయక్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావుకు గిరిజనులు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారన్నారు.భోగ్ బండారు కార్యక్రమం, బంజారా ఆటపాటలు, నృత్యాలతో కోలాటాలు నిర్వహించారు. తండాలో వివిధ హెూదాలో ఉన్న గిరిజనులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీవో వేణుగోపాల్, రాజగోపాల్ పేట ఎస్ఐ రాజు గౌడ్, పంచాయతీ కార్యదర్శి కుమారస్వామి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులుపాల్గొన్నారు.

శానిటరీ ప్యాడ్స్‌తో అనారోగ్య సమస్యలు



నవతెలంగాణ - చిన్నకోడూరు

శానిటరీ ప్యాడ్స్ వాడడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, ఋతుప్రేమ కప్పులతో అనారోగ్య సమస్యలు ఉండవని సిద్దిపేట జిల్లా జడ్పీ చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ అన్నారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల పరిధిలోని మల్లారం గ్రామంలోని మహిళలకు ఋతు ప్రేమ కార్యక్రమంలో పాల్గొని అవగాహన కల్పించారు. మంత్రి హరీష్ రావు సహకారంతో మహిళలు అందరికి ఋతు ప్రేమ కప్పులను అందిస్తున్నట్లు తెలియజేశారు. మెన్స్ వేల్ కప్పులు మాత్రమే వాడుకోవాలని అని అన్నారు. రానున్న రోజుల్లో గ్రామ గ్రామాన మహిళలకు ఋతు ప్రేమ పై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఋతు ప్రేమ కప్పులతో అనారోగ్య సమస్యలు ఉండవు అనీ, శానిటరీ ప్యాడ్స్ వాడడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. పర్యావరణాన్ని రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వనిత రవీందర్ రెడ్డి, డాక్టర్ శాంతి, సర్పంచులు జ్యోతి ఆంజనేయులు, సరితసంపత్, ఎపిఎం మహిపాల్, ఎంపిఒ సోమిరెడ్డి, మహిళలు అధికారులు పాల్గొన్నారు.

తండాలను గ్రామ పంచాయతీలు చేసిన సీఎం కేసీఆర్



నవతెలంగాణ-మద్దూరు

గిరిజన తండాలను గ్రామపంచాయతీలు చేసిన చరిత్ర సీఎం కేసీఆర్‌దే అని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. దూళ్మిట్ట మండలంలోని హనుమా తండాలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా. గిరిజన జాతర కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శనివారం ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వాలు గిరిజనులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ గిరిజన తండాలను గ్రామపంచాయతీగా చేసి అనేక నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేశారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, మద్దూరు దూళ్మిట్ట రైతుబంధు మండల కోఆర్డినేటర్ మేక సంతోష్ కుమార్, బిఆర్ఎస్ దూళ్మిట్ట మండల అధ్యక్షుడు మంద యాదగిరి, సర్పంచ్ జాటోత్ రేణుక కాల్ రామ్, బిఆర్ఎస్ మండల నాయకుడు దీప్లా నాయక్, సర్పంచులు దుబ్బుడు దీపికా వేణుగోపాల్ రెడ్డి, దోమ బాలమణి బాలకృష్ణ, ముక్క కనకయ్య, ఎంపీడీవో శ్రీనివాస్, పి ఆర్ ఏ ఈ వినయ్ కుమార్ రెడ్డి, ఏఈ శ్రీనివాసరావు, ఆర్ఐ ఐలయ్య, ఈసీ పరశు రాం, పాల్గొన్నారు.

నంగునూరులో ఉచిత కుట్టు శిక్షణపై అవగాహన



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల కేంద్రంలో ఉచిత కుట్టు శిక్షణపై శనివారం గ్రామ సర్పంచ్ చౌడుచెర్ల మమత జయపాల్ రెడ్డి, ఎంపీటీసీ కోల సునిత మహేందర్ గౌడ్, సోసైటి చైర్మన్ కోల రమేష్ గౌడ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 40 రోజులు శిక్షణ ఇవ్వబడుతుందని,శిక్షణ కాలములో ప్రతి మహిళకు భోజన సదుపాయం ఉంటుందని చెప్పారు.కుట్టు శిక్షణ పని నేర్చుకున్న ప్రతి మహిళకు కుట్టు మిషన్ ఇచ్చి వారికి సర్టిఫికెట్ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. మంత్రి హరీష్ రావు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నంగునూరు మండల కేంద్రంలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ దేవులపల్లి శోభ కనకయ్య, ఏపీఎం ఆంజనేయులు, సిసి మల్లేశం, సిఏలు ఎం.డి. జహీర్, మహిళలు పాల్గొన్నారు.

నవతెలంగాణ

ఫార్మా రంగంలో హైదరాబాద్ మొదటి స్థానం

- నాణ్యత ప్రమాణాలతో ఔషధాల తయారీ
- ప్రతిష్టాత్మకంగా బెల్ ఫార్మా ప్రారంభం

నవతెలంగాణ-మర్కుక్

ఫార్మా రంగంలో హైదరాబాద్ మొదటి స్థానంలో ఉందని, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఔషధలు తయారు చేస్తున్నామని అరబిందో ఫార్మా అధినేత మదన్ మోహన్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కర్కపట్ల బయోటెక్నాలజీ పార్క్ మూడవ పేజ్‌లో బెల్ పార్మాసిటికల్స్, ఆర్యా డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అరబిందో ఫార్మా అధినేత మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ హైద్రాబాద్ నగరాన్ని ఔషధ తయారీ రంగంలో మొదటి స్థానంలో ఉంచటానికి ఎమ్.ఎస్.ఎమ్. ఈ తరహా పరిశ్రమలు ప్రారంభించాలని సూచించారు. ఎంచుకున్న రంగంలో బెల్ ఫార్మా ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బెల్ ఫార్మా, ఆర్యా లాబ్స్ సహాయ సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన కేంద్ర ప్రభుత్వ డిప్యూటీ డ్రగ్ కంట్రోల్ ఆఫ్ ఇండియా డా. ఎ. రామకిషన్ మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటించే ప్రతి తయారీ ఫార్మా కంపెనీకి కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని తెలిపారు. ఔషధ నియంత్రణనే కాకుండా ప్రమాణాలపై అవగాహన కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం ముందుంటుందని తెలిపారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ బెల్ ఫార్మా, ఆర్యా లాబ్స్ ప్రజలకు అందుబాటులో ఉండే ఔషధ తయారీలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఫార్మా రంగంలో అవకాశాలు మెండుగా ఉన్నాయని సరైన ప్రణాళిక, నిబద్ధతతో ప్రయత్నిస్తే ఔషధ తయారీ రంగంలో ఎంతో అభివృద్ధి చెందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ దంత వైద్య నిపుణులు అఖిల భారత దంత వైద్య మండలి ఉపాధ్యక్షులు డా.సతీష్ కుమార్ రెడ్డి, పల్స్ ఫార్మా వ్యవస్థాపకులు శ్రీ కె.వి.రాంబాబు, ఈ కార్యక్రమానికి బెల్ ఫార్మా ఆర్యా లాబ్స్ చైర్మన్ వై మధుసూదన్ రెడ్డి, డైరెక్టర్, సీఈఓ డా. కె. సోమేశ్వర్, ఇతర డైరెక్టర్లు డా. గంట అనిల్ కుమార్, గిరి అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పరిశ్రమల అధినేతలు బెల్ ఫార్మా ఉద్యోగులు, పోలీస్ అధికారులు రెవిన్యూ సిబ్బంది పరిశ్రమశాఖ అధికారులు తదితరులున్నారు.



బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఫ్యాక్స్ చైర్మన్

నవతెలంగాణ-కోహెడ



మండల కేంద్రానికి చెందిన మొగురం మల్లయ్య ఇటీవల మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులను శనివారం ఫ్యాక్స్ చైర్మన్ పెర్యాల దేవేందర్‌రావు పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని తమప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అలాగే కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తిప్పారపు నాగరాజు, ఉల్లెంగల లింగాచారి, ఎత్తి పద్మయ్య, తలారి నర్సయ్య, ఆరె జగదీష్, తంబటి నర్సయ్య, సుశీల, కనకలక్ష్మి, రాజవ్వ కుటుంబ సభ్యులు మొగురం వెంకటస్వామి, మొగురం నర్సయ్య, మొగురం శంకర్, తదితరులు ఉన్నారు.

పేద విద్యార్థులకు లయన్స్ క్లబ్ సాయం

నవ తెలంగాణ-దుబ్బాక



సిద్దిపేట లయన్స్ క్లబ్ సాయం, పాఠశాల జూనియర్ అసిస్టెంట్ చీకోటి చంద్రశేఖర్ ప్రత్యేక చొరవతో దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన 30 మంది పేద విద్యార్థులకు బుక్కులు, పెన్నులు, ప్యాడ్‌లను అందజేసినట్లు హెచ్ఎం ఏ.నాగభూషణం తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్, జిల్లా అధ్యక్షుడు వినోద్ మొదాని, ప్రధాన కార్యదర్శి గంప రమేష్, జిల్లా వైస్ గవర్నర్ అమర్ నాథ్‌లను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఉపాధ్యాయులు అనిల్ కుమార్, సాదత్ అలీ, శ్రీదేవి, విష్ణువర్ధన్, కెవికె చారి, నరేందర్, కృష్ణమూర్తి, బాలకృష్ణ, శ్రీకాంత్, పద్మావతి, రాజేందర్, సిఆర్ పి నవీన్, రేణుక పలువురు ఉన్నారు.

గ్రామ గ్రామాన పశు వైద్య సేవలు అందించాలి

రాష్ట్ర ప్రోగ్రాం ఆఫీసర్ భాగిష్ మిశ్రా

నవ తెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ ప్రాంతంలో గ్రామ గ్రామాన పశు వైద్య సేవలు అందించాలని పశు సంవర్ధశాఖ రాష్ట్ర ప్రోగ్రాం ఆఫీసర్ భాగిష్ మిశ్రా అన్నారు. శనివారం హుస్నాబాద్‌లో సంచార పశు వైద్యశాల టోల్ ఫ్రీ 1968 అత్యవసర వైద్య సేవల వాహనాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రోగ్రాం ఆఫీసర్ భాగిష్ మిశ్రా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1968 టోల్ ఫ్రీ తో పశువులకు గ్రామ గ్రామాన మెరుగైన సేవలు అందించాలని సూచించారు. పశు వైద్య టోల్ ఫ్రీ వాహనంలోని మందులను, పరికరాలను పరిశీలించారు. ప్రతి గ్రామంలో పశువులకు మెరుగైన వైద్యం అందించేలా సిబ్బంది సహకరించాలని సూచించారు. వైద్య సేవలలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. హుస్నాబాద్‌లో 1968తో పశు వైద్య సేవలు అందించడంలో సిబ్బంది సేవలు బాగున్నాయని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ మేనేజర్ సలీం, ఏ ఎఫ్ సి చక్రపాణి , డాక్టర్ స్రవంతి, పరవెట్ రోహిణి, రాజేష్, రవి, హెల్పర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో సర్టిఫికెట్ ల పరిశీలన

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలం రాజ గోపాల్ పేట పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశం కోసం శనివారం సర్టిఫికేట్‌ల ను పరిశీలించినట్లు రాజగోపాల్ పేట ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్ సూర్య నారాయణ తెలిపారు. రెండో రోజు 303 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ నెల 19 వరకు సర్టిఫికెట్‌ల పరిశీలన కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సారంగపాణి, నితిన్ పవార్, సంధ్యారాణి, శ్రీనివాస్, విజయ్ కుమార్, కవిత, వైదేయి, రాజమౌళి, జ్యోతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్

నవతెలంగాణ-చేర్యాల:



మున్నూరు కాపులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసి డెంట్ తాడెం రంజిత కృష్ణమూర్తి ఆధ్వర్యంలో శనివారం చేర్యాల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఎస్.కె.ఆరిఫాకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కొండ దేవయ్య పటేల్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపులు దాదాపు 40 లక్షల మంది ఉన్నారని, మున్నూరు కాపుల ప్రధాన వృత్తి వ్యవసాయమని, అందులో కొంతమందికి మాత్రమే భూములు ఉన్నాయని ఎక్కువ శాతం మంది మున్నూరు కాపులు కౌలు రైతులుగా, కూలీలుగా పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నార న్నారు. వారి కుటుంబాలకు ఆర్థిక చేయుత అందించేందుకు రూ.5000 వేల కోట్ల నిధితో మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణలోని 33 జిల్లాలలో ప్రతి జిల్లా కేంద్రంలో మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహాలు నిర్మించేందుకు ఎకరం భూమి, రూ.2 కోట్లు నిధులు మంజూరు చేయాలని అన్నారు. బీసీలకు ఇస్తున్న లక్ష రూపాయల పథకం మున్నూరు కాపులకు వర్తింపజేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అక్కడి ప్రభుత్వం ఇప్పటికే కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని అదే తరహాలో తెలంగాణలో కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం చేర్యాల పట్టణ అధ్యక్షులు పాల లక్ష్మీనారాయణ, కార్యదర్శి పిల్లి చంద్రం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనంతల మల్లేశం, వెలుగల రాజు, ఉట్లపల్లి శ్రీనివాస్,పాల బాలరాజు పాల్గొన్నారు.

ఎర్రవల్లి పాఠశాలకు అంజన్న రూ.50 వేల విరాళం

నవతెలంగాణ-మర్కుక్



మర్కుక్ మండలంలోని ఎర్రవల్లి ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యా వాలంటీర్లకు వేతనాలు అందించడానికి తమ వంతు సాయంగా డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి పాఠశాలకు రూ.50 వేల విరాళం ప్రకటించారు. శనివారం సర్పంచ్ భాగ్య బిక్షపతి స్థానిక నాయకులతో కలిసి అంజన్న వద్దకు వెళ్లి విషయం చెప్పగా స్పందించి తన సాయాన్ని అందజేశారు. అలాగే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి డిప్యూటేషన్‌పై ఉపాధ్యాయులను ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్, నాయకులు అంజిరెడ్డిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గీసు మల్లేశం, నాయకులు శ్రీశైలం, నవీన్ రెడ్డి, రామచంద్రారెడ్డి, నవీన్, తదితరులున్నారు.

నా ఉద్యోగం నాకు ఇప్పించాలి



నవ తెలంగాణ-సిద్దిపేట : మందపల్లి వద్ద గల అగ్రికల్చర్ కారిడార్‌లో భూమిని కోల్పోయిన తమకు, డీఎక్స్ఎన్ కంపెనీలో ఉద్యోగం ఇచ్చినట్టే ఇచ్చి తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మందపల్లి గ్రామానికి చెందిన మోకిడి స్వప్న ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోనీ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత ఎనిమిది నెలలుగా డీఎక్స్ఎన్‌లో పని చేస్తున్నానని, తమ పాపకు ఆరోగ్యం బాగోలేక వారం రోజులు సెలవులో ఉన్నామన్నారు. తర్వాత కంపెనీకి ఉద్యోగం కోసం వెళ్లగా తన పాత సెక్షన్‌ను మార్చి మరో సెక్షన్‌కు మార్చారన్నారు. ఈ సెక్షన్లో ఏసి ఉండడంవల్ల రెండు రోజులు డ్యూటీ చేయగానే కళ్ళు తిరిగి పడిపోయానని, వైద్యులను సంప్రదించగా ఏసి ఉండడంవల్ల శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా ఉందని వైద్యులు తెలిపారన్నారు. ఈ విషయాన్ని డీఎక్స్ఎన్ కంపెనీ కాంట్రాక్టర్‌కు తెలుపగా సెక్షన్ మారుస్తామని చెప్పి ఇప్పటికీ మార్చడం లేదని వాపోయారు. ఇదే విషయంపై మంత్రి హరీశ్‌రావును తాము కలిశామని, మీరు మంత్రిని కలిశారు కదా తానే ఉద్యోగంలోకి తీసుకుంటారని కాంట్రాక్టర్ చంద్రకాంత్ మాట్లాడుతున్నట్లు ఆరోపించారు. ఈ విషయంపై తమకు ఎలాగైనా న్యాయం చేయాలని, తన ఉద్యోగం తనకు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్ : ఫీజుల నియంత్రణలో నిబంధనలు పాటించకుండా ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్న ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి డిమాండ్ చేశారు. శనివారం హుస్నాబాద్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత విద్య అందించాలని అన్నారు. సిద్ధిపేట జిల్లాలో అనేక ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు విచ్చలవిడిగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. అనేక కార్పొరేట్ పాఠశాలల్లో యదేచ్ఛగా ఫీజులు వసూళ్ల చేస్తూ, తల్లిదండ్రులను పీడిస్తూ పాఠశాలలు నడుపుతున్నారని అన్నారు. యూనిఫారం,షూస్ ,టై,బుక్స్,స్పోర్ట్స్ డ్రస్ తదితర మెటీరియల్ తమ పాఠశాలలోనే తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులను ఒత్తిడి చేస్తున్నారని, బుక్స్, యూనిఫాం పేరుతో వేల రూపాయలు ఫీజులు వసూళ్ల చేస్తున్న జిల్లా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఫీజులు నియంత్రించకపోతే పాఠశాలల ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనా కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అరవింద్, దాసరి ప్రశాంత్, సహాయ కార్యదర్శి నాచారం శేఖర్, నాయకులు రిషి, సాయి దీక్షిత్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-అక్కన్నపేట 59

అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామంలో శనివారం చుంచు లక్ష్మీ (25) అనారోగ్యంతో మరణించింది. ఈ సందర్భంగా ఆమె మృతదేహానికి నివాళులర్పించిన గ్రామ సర్పంచ్ గద్దల రమేష్, అనంతరం వారి కుటుంబానికి దహన ఖర్చులకోసం రూ.5 వేల సాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఊర్లో ఎవరు మరణించినా తప్పనిసరిగా ఈ సాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆవుల చిన్న వెంకటయ్య, గద్దల శ్రీనివాస్, గడ్డమీది తిరుపతి, చుంచు వెంకటయ్య ఎర్ర,చుంచు రామయ్య, గద్దల ప్రవీణ్, చుంచు బిక్షపతి, చుంచు రజినీకాంత్, చుంచు మహేష్, ముడికే మల్లమ్మ, పొన్నాల నాగయ్య, చుంచు దుర్గమ్మ, కామద్రి ఎల్లమ్మ కారోబార్ చుంచు పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.